ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, డిసెంబర్ 9, 2025 | సంపుటి - 22 | సంచిక 78 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2

**హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నోవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది.**



# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం**

**కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు**

2



- అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ • సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ • రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు • సమ్మిట్ చుట్టూ భారీగా బందోబస్త్ ఏర్పాటు

> *తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.*

**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):**

పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు.



# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
- వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం

2

**న్యూఢిల్లీ,డిసెంబర్8(నినాదం):**

దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

- అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
- రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):**

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శకలేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు.

2

## నడి రోడ్డుపై వ్యక్తిని అడ్డగించి

**కత్తులతో పొడిచి దారుణ హత్య**

**పాత కక్షలే రియల్ వ్యాపారిని అంత మొందించాయా?**

**కూతురును స్కూల్లో వదిలి వస్తుండగా అదును చూసి...**

**చంపిన గుర్తుతెలియని దుండగులు.**

**సాకేత్ కాలనీలో దారుణం**

2

**జవహర్ నగర్, డిసెంబర్ 8 (నినాదం):**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకేత్ కాలనీలో దారుణం చోటుచేసుకుంది. స్కూల్లో కూతురుని వదిలి ఓ వ్యక్తి ఇంటికి వస్తుండగా.... అదను కోసం కాపుకాచి కూర్చున్న గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనదారుడుని అడ్డగించి... కత్తులతో విచక్షణారహితంగా నరికి దారుణంగా హత్య చేశారు.



## మావోయిస్టులకు మరో దెబ్బ

**కీలక నేత రాంధెర్‌తో పాటు పలువురు లొంగుబాటు**

2

**రాయ్‌పూర్,డిసెంబర్8(నినాదం):**

మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కీలక నాయకుడు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంధెర్ కూడా ఉన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలిపిన ఎంఎంసీ జోన్‌లో రాంధెర్ కీలకంగా పని చేస్తున్నారు. మావోయిస్టు అగ్రనేత శీఘ్రనేత మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఎంఎంసీ బాధ్యతలన్నీ రాంధెర్ చూసినట్లు పోలీసులు వెల్లడిరచారు. తాజాగా లొంగిపోయిన రాంధెర్‌పై రూ.3 కోట్ల రివార్డు ఉందని పోలీసులు ప్రకటించారు. రాంధెర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నక్సల్ క్రియాశీలతను గణనీయంగా తగ్గిస్తుందని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవలి నెలల్లో వివిధ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతుండటం గమనార్హం. మావోయిస్టు నాయకత్వంలో అంతర్గత విభేదాలు, భద్రతాదళాల ఆపరేషన్ల కఠినతరం, ప్రభుత్వ పునరావాస పథకాలు వంటి పరిణామాలు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటుకు కారణమైనట్లు అధికారులు అభిప్రాయపడ్డారు.



## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షోభానికి కారణం

- భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు
- మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం
- రాజ్యసభలోపౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,డిసెంబర్8(నినాదం):**

ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్ లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం.

2

## సిద్దరామయ్య ఎన్నికపై సవాల్ నోటీసులు

**జారీ చేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, నినాదం:**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒక వైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

## ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం

**సిఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ వెల్లడి**

**ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు**

2

**హైదరాబాద్, నినాదం:**

ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదిలావుంటే తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడిరచారు. తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు.





## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడిరచారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిరదని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

## రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తాలేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి ప్లలె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండిరగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ్ఞ నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్‌ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్‌రావు దుయ్యబట్టారు.

## ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం

గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచ మార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసిందని కరణ్ అదానీ పేర్కొన్నారు.

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షోభానికి కారణం

పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడిరచారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్‌ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడిరచింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

మొదటిపేజీ తరువాయి



గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడిరచారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిరదని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్`2047 దార్శనికతకు బీజం పడిరదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్`డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతో పాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమికండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి

నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడిరచారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

### రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు

తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబర్ సమ్మిట్ ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేదిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెళ్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్య మంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో మీర్‌ఖాన్‌పేట వచ్చే మార్గాల్లో సోమ, మంగళవారాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, సాధారణ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ప్రధానంగా హైదరాబాద్`శ్రీశైలం జాతీయ రహదారి (ఎన్‌హెచ్`765)లో వీడియోకాన్ జంక్షన్ నుంచి తుక్కుగూడ, నెహ్రూ ఔటర్ రోటరీ (ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ నంబర్`14), హర్షాగూడ, మహేశ్వరం గేట్, కొత్తూర్ క్రాస్ రోడ్స్, పవర్ గ్రిడ్ జంక్షన్ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. కొత్తూర్ క్రాస్ రోడ్స్ నుంచి పెద్ద గోల్కొండ, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్`15 మధ్య ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఔటర్ నుంచి ఎన్‌హెచ్`765 మీదుగా వచ్చే భారీ వాహనాలు తుక్కుగూడ ఔటర్ (ఎగ్జిట్ నంబర్`14) వద్ద కాకుండా పెద్ద గోల్కొండ, ఓఆర్‌ఆర్ (ఎగ్జిట్15) వద్ద మళ్లింపులు తీసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడిరచారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, బెటాలియన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఏఆర్, స్పెషల్ పార్టీ తదితర విభాగాల నుంచి మొత్తం 6 వేల మంది సిబ్బందిని మోహరించా మని, వీరంతా రెండ్రోజులపాటు బందోబస్తు విధుల్లో ఉంటారని ప్రకటించారు. మొత్తం ఆరు అంచెల భద్రత నడుమ ఈ కార్యక్రమం జరుగుతుందని, సమ్మిట్ ప్రధాన వేదిక వద్ద ముగ్గురు అడిషనల్ డీజీలు, ఐదుగురు ఐజీపీలు, 10 మంది ఐపీఎస్‌లు, 170 మంది యువ పోలీస్ అధికారులు, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాంకేతికతలో నిపుణులైన డీసీపీ స్థాయి సిబ్బంది భద్రతను పర్యవేక్షిస్తారని వివరించారు. పార్కింగ్ మేనేజ్‌మెంట్‌కు డీసీపీ స్థాయి అధికారులను నియమించామని, సభాప్రాంగణానికి వచ్చే వీవీఐపీల భద్రత కోసం స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఈవెంట్ సెక్యూరిటీ టీమ్‌లు ఉంటాయని తెలిపారు. వేదికతోపాటు వీవీఐపీలు వచ్చే మార్గాలు, పారింగ్ జోన్లలో 115 నైట్`విజన్, పీటీజెడ్ కెమెరాలు అమర్చామని, ఇవి ప్రధాన కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై ఉంటాయని పేర్కొన్నారు. టాఫిక్, భద్రత, సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించేందుకు 10 డ్రోన్ బృందాలను మోహరించినట్టు తెలిపారు.

## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):**

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్‌కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్‌ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013`14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎ `లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎ `లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్‌ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇండిగో సంక్షోభంపై అత్యసవర చర్చ కుదరదు

**ఇప్పటికే ప్రభుత్వం అన్నిరకాలు చర్యలు తీసుకుంటోంది**

**పిటిషన్లపై విచారించేందుకు ధర్మాసనం తిరస్కరణ**

**న్యూఢిల్లీ,నినాదం:**

ఇండిగో విమానాల రద్దుపై న్యాయ జోక్యం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. పరిస్థితులను గమనించి, దానిని పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుందని పేర్కొంది. లక్షలాది మంది వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారనే వాస్తవాన్ని తాము గమనించామని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశం. లక్షలాది మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. భారత ప్రభుత్వం సకాలంలో చర్య తీసుకుని ఈ సమస్యను గుర్తించిందని మాకు తెలుసు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన సమస్యలు ఉంటాయని తెలుసని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం పేర్కొంది. గత కొన్ని రోజులుగా పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయని, దీంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఒక న్యాయవాది కోర్టుకు తెలిపారు. విమానాల రద్దు గురించి ప్రయాణికులకు తెలియజేయబడదు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 95 విమానాశ్రయాల్లో సుమారు 2,500 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని, ప్రయాణికులు ఇబ్బందులు ప డుతున్నారని అన్నారు. ఇండిగో సంక్షోభం ఏడవ రోజుకి చేరుకుంది. సోమవారం ఢల్లీ, బెంగళూరు విమానాశ్రయాల నుండి 250కి పైగా ఇండిగో విమానాలు రద్దయ్యాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే బెంగళూరు విమానాశ్రయం 117 సేవలను రద్దు చేసినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదలచుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది.

## మల్కాజిగిరి ప్రాంతంలోమరో రియల్టర్ హత్య

హైదరాబాద్ : హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడిరచిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది.

IN THE COURT OF THE HON'BLE II JUNIOUR CIVIL JUDGE MM DIST. AT: L.B NAGAR

O.S No 1322 of 2025

Between:
Smt.Annapureddy Annapurna & Others ...Plaintiffs
And
1. Kesireddy Dayakar Reddy
2. All concerned ...Defendants

Whereas, Smt. Smt.Annapureddy Annapurnaand others, have instituted the above suit for declaration to declare them as the Legal Heirs and successors of Late Annapureddy Narsimha Reddy
The above case is posted to 18-12-2025 at about 10-30 Am for filing any objection from any one for if no objection will receive from any one the matter will be decided on merits before the said Hon'ble Court.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/s.D.MADHUKER REDDY
P.SANGAMESHWAR,
Advocates
H.No.5-31,Buddha Nagar, Peerzadiguda,Uppal Depot, Medipalli Mandal, MM Dist.

## జవహర్ నగర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా కాసోజు యాకచారి ఎన్నిక

**ప్రజలకు సేవ చేసే వారికే తగిన పదవులు**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**



**జవహర్ నగర్, డిసెంబర్ 8 (నినాదం):** ప్రజలకు సేవ చేసే వారికే పదవులు వాటి అంతట అవే వస్తాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు (డిసిసి) సీనియర్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు షఫీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి జవహర్ నగర్ వాసి కాసోజు యాక చారి జవహర్ నగర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం జవహర్ నగర్ నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా తోట కూర వజ్రేష్ యాదవ్ ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పేదలకు సేవ చేసిన వారికి ప్రజాభిమానం ఉన్న నాయకులకు పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవులు వాటంతట అవే వరిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా యాకచారి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు నంగునూరు అశోక్ గుప్తా, రాగుల ఐలయ్య, బాచుపల్లి దయాకర్ చారి, అనిల్, సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్, భాస్కర్ గౌడ్, లక్ష్మణ్, రమేష్ చారి, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపిలో బీసీ రాష్ట్ర, నియోజకవర్గ జేపీసీ నాయకులు చేరిక



**ఆర్మూర్, డిసెంబర్ 8 (నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ%శీ% బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఎమ్మెల్సీ పోరం రాష్ట్ర అధ్యక్షులు అబ్బ గోని అశోక్ గౌడ్, ఆయన అనుచరులు తెలంగాణ ఎమ్మెల్సీ బీసీ పోరం నాయకులు దశరథ్, తెలంగాణ ఎమ్మెల్సీ పోరం బిసి బాల్కొండ నియోజవర్గ ఇన్చార్జ్ నాయకులు బండి నారాయణ, మహిళా బాల్కొండ నియోజకవర్గస్థాయి నాయకురాలు దండు జ్యోతి, ఆధ్వర్యంలో అబ్బ గోని అశోక్ గౌడ్ పిలుపుమేరకు 400 మహిళలు, యువకులు సోమవారం రోజున బాల్కొండ మండల కేంద్రంలో గల విబాల్కొండ మండల కేంద్రంలో గల వి.కన్వెన్షన్, బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు దినేష్ కులకర్ణి, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ బిజెపి నాయకులు ఏలేటి మల్లికార్జున రెడ్డి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మోర్తాడ్ మండలం నుండి గట్ల సురేష్, మోర్తాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎం. శివానందరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి పార్టీలో చేరిన వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులకర్ణి, బాల్కొండ బిజెపి పార్టీ ఇన్చార్జి నాయకులు ఏలేటి మల్లికార్జున్రెడ్డి బిజెపి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. తెలంగాణ ఎమ్మెల్సీ పోరం రాష్ట్ర అధ్యక్షులు అబ్బవోనిఅబ్బ గోని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు మహిళలు యువకులు, యువకులు, నాయకులు బాల్కొండ బస్టాండ్ ప్రాంతం నుండి బైక్ ర్యాలీ, నాయకులు మహిళలు కాలినడకన పాదయాత్ర తోబయాత్రగా నాయకులు మహిళలు కాలినడకన శోభయాత్రగా బిజెపి పార్టీ కార్యాలయం వరకు తరలివెళ్లి, టపాసులు బాలసంచా లు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం బాల్కొండ లో గల బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అబ్బ గోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలు రిజర్వేషన్లు అడగకుండానే, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి, టిఆర్ఎస్ పార్టీ సైతం బీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించి 23 శాతమే ఎన్నిక ల్లో కల్పించి, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా, 17 శాతమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించి మోసం చేసిందని, అందుకే బీసీలకు మోసం చేసినందుకే బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్లు బిజెపి ప్రభుత్వంతో సాధ్యమని, ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బీసీ ఎమ్మెల్సీ పోరం నాయకులు, యువజన సంఘాల సభ్యులు, బాల్కొండ నియోజకవర్గం స్థాయి వివిధ మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి శబరిమలకు ప్రత్యేక బస్సులు : డి.ఎం. పండరీ



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 8.(నినాదం):** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కె పండరి తెలిపారు.స్వాములు కాని నాన్ స్వాములు కాని బుక్ చేసుకొని అవకాశం ఉంటుందని తెలిపారు. నిర్మల్ నుండి కానిపాకం,అరుణాచలం,శ్రీశైలం, పలని, శబరిమల వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు మధురై నుండి నిర్మల్ కు చేరుకుంటుందని, 6 రోజుల ప్రయాణం ఒకరికి టికెట్ ధర 7650/- ఉంటుందని, ఇలాంటి టోల్ ట్యాక్స్ లు, భారత్ టాక్స్ లు ప్రయాణికుల వద్ద వసూల్ చేయమని ఆయన తెలిపారు.దర్శనానికి వెళ్లి వచ్చే వారికి సౌకర్యం ఉంటుందని మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, 7382842582 లో సంప్రదించాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి క్షేమంగా గమ్యం చేరండి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India
మిర్యాలగూడ (SOL ID: 56690) – మహబూబ్‌నగర్ రీజియన్,
మొబైల్: 9160777135,
ఇ-మెయిల్ ఐడి: ubin0556696@unionbankofindia.bank.in

Ref: 56690/SARFAESIA/Demand Notice-1/269949160/2025-26 Date: 22.10.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి: 1. దరఖాస్తుదారు: శ్రీమతి జంపుల నీలవేణి భర్త జంపుల లక్ష్మణ్, చిరునామా: ఇంటి నెం. 18-730, అశోక్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్: 9985265139. 2. సహ-దరఖాస్తుదారు: జంపుల లక్ష్మణ్ తండ్రి జంపుల సత్యనారాయణ, చిరునామా: ఇంటి నెం. 18-730, అశోక్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్: 9985265139.

సర్/మేడమ్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీరు మా మిర్యాలగూడ బ్రాంచ్ నుండి ఈ క్రింది క్రెడిట్ సదుపాయాన్ని ఉమ్మడిగా ఉందినారు మరియు క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 18.10.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 22.10.2025 నాటికి రూ. 20,10,270.57 (రూపాయలు ఇరవై లక్షల పది వేల రెండు వందల డెబ్బై మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర చార్జీలు అదనము.

పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలోని నెం. 1 నుండి బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | పథకం | ఖాతా నెం. | పరిమితి | ఎన్‌పిఎ తేది అనగా 22.10.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | HL006 | 566906650000199 | రూ. 20,00,000/- | రూ. 20,10,270.57 + వడ్డీ మరియు ఈ తేదీ నాటికి తదుపరి చార్జీలు |
| | | | మొత్తం | రూ. 20,10,270.57 + వడ్డీ మరియు ఈ తేదీ నాటికి తదుపరి చార్జీలు |

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించదానికి, శ్రీమతి జంపుల నీలవేణి భర్త శ్రీ జంపుల లక్ష్మణ్ గారు 15.10.2016న పత్రాలను అమలు చేశారు మరియు 22.12.2020 తేదీ నాటి MOTD డాక్యుమెంట్ నెం. 7086/2020 ద్వారా క్రింద వివరించిన ఆస్తి యొక్క సమాన తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించారు. ఎస్ఆర్ఓ మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.

తనఖా ఆస్తి వివరణ: శ్రీమతి జంపుల నీలవేణి భర్త శ్రీ జంపుల లక్ష్మణ్ కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్, హనుమాన్‌పేట వద్ద బ్లాక్ నెం. 18లోని సర్వే నెం. 824 లో 121.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇంటి ప్లాట్ డోర్ నెం. 18-1917/4/1 (అసెస్‌మెంట్ నెం. 1041007554) యావదాస్తి. డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు: ముకురాల రజిత యొక్క ఇల్లు, పడమర: ఎం. సీతా రామయ్య యొక్క ఇల్లు, ఉత్తరం: 33" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. 20,10,270.57 (రూపాయలు ఇరవై లక్షల పది వేల రెండు వందల డెబ్బై మరియు పైసలు యాభై ఏడు మాత్రమే)లను తదుపరి వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.

ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తేది: 22.10.2025 అధీకృత అధికారి
ప్రదేశం: మిర్యాలగూడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### ఒక్క అవకాశం ఇస్తే కొత్త కొత్తూరుని

## అభివృద్ధి పథంలో నడిపిస్తా

**బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ సక్కు**



**పాలేరు డిసెంబర్ 08 ( నినాదం) :** నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ సక్కు (భర్త బాలాజీ) కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే కొత్త కొత్తూరును అన్ని రంగాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగి రామారావు దేవరశెట్టి రాము పగిడిమర్రి అజయ్ శెట్టిపల్లి నరసింహారావు వల్లాల శ్రీనివాసరావు మూడు నాగేంద్రబాబు వల్లాల విజయ్ లోడిగ కొండలు గుగులోతు రమ గుగులోతు వీరమ్మ మూడు అదిలక్ష్మి వల్లాల సత్యవతి దేవ శెట్టి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda
కుత్బుల్లాపూర్ బ్రాంచ్
చిరునామా: ఇంటి నెం. 5-73, భాగ్యలక్ష్మి నగర్, కుత్బుల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500055. ఫోన్: 7993316574
ఇ-మెయిల్: quthba@bankofbaroda.com

**వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువపెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి పొందడమైనది/జప్తు చేయడమైనది మరియు వాటిని "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన వేలము వేయబడును.

రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం.: దరఖాస్తుదారు: శ్రీమతి నవ్య లింగిశెట్టి, భర్త లింగిశెట్టి శ్రీనాథ్, 6/బి, ఎంబజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్, 21వ లేన్, గౌతమి విద్యా ధామం దగ్గర, సంజీవ రెడ్డి నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038. ఖాతా నెం. 57750600003833, మొత్తం బకాయి మొత్తం 30.11.2025 నాటికి రూ. 9,55,345/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఐదు వేల మూడు వందల నలభై ఐదు మాత్రమే) దానిపై ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీ + లీగల్ మరియు ఇతర వ్యయములు (వసూలైన మొత్తం ఉంటే అది తీసివేసి)

| క్ర. సం. | వాహనము యొక్క వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| 1. | Vehicle: TATA PUNCH CREATIVE 1.2P MT BS VI Color: TROPICAL MIST, Engine No.: REVTRN10AXXM0884 Chasis No. MAT63401NPAF9760, Registration No. TS 09 6956 Date of Registration: 03.05.2024. Fuel Type: PETROL | రూ. 6,50,000/- | రూ. 65,000/- |
| | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: SARFAESI AUCTION ACCOUNT: ఖాతా నెం. 5775060015181869, IFSC కోడ్ BARB0QUTHBA, (Fifth letter ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, కుత్బుల్లాపూర్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://baanknet.com. ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 09.01.2026, శుక్రవారము మ. 12.00 గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేదీ: 09.01.2026, శుక్రవారము సా. 05.00 గం.లలోగా, కాగోరు కొనుగోలుదారులు/ బిడ్డర్లు వాహనమును తేది: 08.01.2026న లేదా అలోగా ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు. (బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును.

| బ్యాంక్ నెట్ ఆస్తి ఐడి: BARBCARNAVYA | ఇ-వేలం ఐడి: 212074 |
|---|---|

ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు: 1. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా అందిన లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు లేదా నిరాకరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2. ఎటువంటి కారణము తెలుపకుండా ఇ-వేలమును స్వీకరించుట/నిరాకరించుట/వాయిదా/రద్దు చేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3. అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు తెలిసిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి తాకట్టు రుణ భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణ భారములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://baanknet.com కు రిఫర్ చేయవలెను).

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.baanknet.com వెబ్‌సైట్ లింక్‌ను చూడండి/సందర్శించండి. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ ఉదయ్ ప్రతాప్ సింగ్, చీఫ్ మేనేజర్ (బ్రాంచ్ హెడ్), మొబైల్ నంబర్ 7993316574ను సంప్రదించవచ్చును.

గమనిక: బిడ్డరు పార్కింగ్ యార్డు నుండి వాహనము విడుదల తేదీ వరకు వాహనము పార్కింగ్, చార్జీలు మరియు ఆర్.టి.ఓ. చార్జీలను భరించాలి.

తేది: 09.12.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి॥
Regd.No.1108/T.E.
హెడ్ ఆఫీస్ : #3-1-17&18, సుందర్ టాకీస్ రోడ్డు, గాంధీ చౌక్, ఖమ్మం-507003, తెలంగాణ.

**SARFAESI ACT, 2002 టెండర్/ వేలం అమ్మకం ప్రకటన**

ఈ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారులు భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందిన లోన్‌కు సంబంధించి దీ.15.07.2025 నాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.25,34,818.68 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై నాలుగు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు తిరిగి చెల్లించమని 15.07.2025 తేదీన భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసినారు. అయినప్పటికీ మీరు మొత్తం బకాయి చెల్లించుటలో విఫలమైనారు. కావున SARFAESI Act యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని 10-10-2025 తేదీన స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి SARFAESI Act యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) మరియు (12) నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందు రూల్స్ 8 మరియు 9 క్రింద తనఖావుంచిన దిగువ స్థిరాస్తులను బహిరంగ వేలము ద్వారా విక్రయించాలని ప్రతిపాదించారు.

ఖాతా / ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా

ఋణగ్రహీత/లు: శ్రీ జూన సత్యనారాయణ మూర్తి, తండ్రి: చిదానందయ్య, R/o.ఫ్లాట్ నెం.205, హెచ్-బ్లాక్, గ్రీన్ స్పేస్ సిగ్నేచర్, నర్సింగి, పుప్పాలగూడ, రంగారెడ్డి జిల్లా-500089. హామీదారు/లు: శ్రీ ముక్కమాల వెంకట కామేశ్వరరావు, తండ్రి: వెంకట సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.301, తిరుమల ప్రైడ్, రోడ్డు నెం.1, గీతా నగర్, నేరేడ్‌మెట్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500056.

విక్రయించాల్సిన తనఖా పెట్టబడిన ఆస్తుల యొక్క వివరములు

ఖమ్మం జిల్లా, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, శ్రీనివాస నగర్, సర్వే నెం.411, 427, 431 మరియు 432 నందు శ్రీ జూన సత్యనారాయణ మూర్తి, తండ్రి: చిదానందయ్య పేరునగల 223.33 చ॥గ॥ = 186.73 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.26 రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.27; పడమర: 40'-00" అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: 40'-00" అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.25.

| ఆస్తి ఐటమ్ నెం. | రిజర్వుధర | బయానా | డాక్యుమెంట్స్ మరియు బయానా సమర్పించుటకు చివరి తేదీ | బిడ్ పెంపుదల మొత్తం | ఆస్తుల యొక్క తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | రూ. 30,15,000/- | రూ. 3,01,500/- | 16-01-2025 సా॥ 4.00 గం॥లలోపు | రూ. 31,000/- | 15-01-2025 నుండి 16-01-2025 వరకు మ॥ 03.00 గం॥ల నుండి సా॥గం॥ 5.00 వరకు |
| వేలం యొక్క తేది & సమయం | 19-01-2025 మ॥ 3.00 గం॥ నుండి మ॥ 4.00 గం॥ల వరకు. వేలం ముగిసే ముందు చివరి ఐదు నిమిషాలలోపు వేలం వేయబడితే, వేలం ముగింపు సమయం ప్రతిసారీ 5 నిమిషాలు పొడిగించబడుతుంది. | | | | |
| చెల్లింపు పద్ధతి | "అధీకృత అధికారి, భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచి" పేరుమీద ఖమ్మం నందు చెల్లుబాటు అయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ ద్వారా చెల్లించవలెను. | | | | |

వేలం జరుగు ప్రదేశము: భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హెడ్ ఆఫీస్: ఇంటి నెం.3-1-17 & 18, సుందర్ టాకీస్ రోడ్డు, గాంధీ చౌక్, ఖమ్మం.

అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు: 01) వేలం/బిడ్డింగ్ బహిరంగ వేలం ద్వారా మాత్రమే ఉంటుంది. 02) బహిరంగ వేలంలో బిడ్డింగ్ కొరకు ఖమ్మం ప్రధాన కార్యాలయం నందు బిడ్డర్లు పాల్గొనవచ్చును. 03) బిడ్డర్లు బహిరంగ వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి తమ బిడ్‌లను సమర్పించడానికి ముందుగానే వేలం యొక్క అమ్మకం & వేలం దరఖాస్తు ఫారమ్ యొక్క నియమాలు మరియు నిబంధనల కొరకు ఖమ్మం ప్రధాన కార్యాలయం, 4వ అంతస్తు, రికవరీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గాంధీ చౌక్, ఖమ్మంకు వెళ్లాలని సూచించడమైనది. 04) బహిరంగ వేలం నందు విక్రయంలో పాల్గొనేందుకు ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగానే బయానా (EMD) ని చెల్లించి, తమ వివరాలను ఖమ్మం ప్రధాన కార్యాలయం, 4వ అంతస్తు, రికవరీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గాంధీ చౌక్, ఖమ్మంలో నమోదు చేసుకోవలెను. 05) బహిరంగ వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్నవిధంగా తిరిగి చెల్లించదగిన బయానాను సూచించిన చెల్లింపు విధానంలో డిపాజిట్ చేయవలెను. ఉద్దేశించిన బిడ్డర్లు తమ "పబ్లిక్-ఆక్షన్ ఇయమ్‌డి ఫామ్" కి సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్, ఐడి ప్రూఫ్ కాపీ మరియు పాన్ కార్డ్‌ను, డాక్యుమెంట్ ను ఎన్వలప్ కవర్‌లో వుంచి కవరు పైభాగంలో "పబ్లిక్ ఆక్షన్ ఫామ్" అని వ్రాసి అధీకృత అధికారికి సమర్పించాలి / పంపాలి. బయానుకు ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. 06) రిజర్వుధరకంటే తక్కువకు ఆస్తి "విక్రయించబడదు". 07) అధీకృత అధికారి అత్యధిక బిడ్ లేదా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను అంగీకరించడానికి కట్టుబడి ఉండరు. మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి లేదా రద్దు చేయడానికి, బహిరంగ వేలాన్ని వాయిదా వేసే హక్కును కలిగి ఉంటారు. 08) విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించిన విజయవంతమైన బిడ్డర్ అదేరోజు వెంటనే బిడ్‌మొత్తంలో 25% (EMD తో కలిపి) డిపాజిట్ చేయవలెను మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయం నిర్ధారించబడిన తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన 75% బిడ్ మొత్తం జమచేయాలి. అన్ని డిపాజిట్ మరియు చెల్లింపులు నిర్దిష్ట చెల్లింపు విధానంలో ఉండాలి. 09) నిర్దిష్ట సమయంలోగా విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు ద్వారా ఏదశలోనైనా చెల్లింపులో డిఫాల్ట్ అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మరలా అమ్మకానికి ఉంచబడుతుంది. 10) ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" పద్ధతిలో విక్రయించబడును. 11) బ్యాంకుకు తెలిసి ఆస్తిపై ముందస్తు ఋణభారాలు "ఏమి లేవు". 12) ఆస్తికి సంబంధించిన సెస్, అమ్మకపు పన్ను (వర్తిస్తే) మరియు ఏదైనా ఇతర చట్టబద్ధమైన బకాయిలు లేదా మునిసిపల్ ట్యాక్స్, విద్యుత్ ఛార్జీలు, భూ వినియోగ మార్పిడి ఛార్జీలు, సొసైటీ ఛార్జీలు, నిర్వహణ ఛార్జీలు మరియు అన్ని ఇతర యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు వంటి ఇతర బకాయిలు, ఆస్తికి సంబంధించిన పన్నులు మరియు అవుట్‌గోయింగ్ రేట్లను కొనుగోలుదారుడే భరించవలెను.

గమనిక: ఆస్తుల వివరాలను నిర్ధారించడం కోసం మరియు ఆస్తుల తనిఖీ కోసం ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ మేనేజర్, గాంధీ చౌక్ బ్రాంచ్, మొబైల్ నెం. 96033 66344 లేదా అధీకృత అధికారి నెం. 9603699971 నందు సంప్రదించవచ్చు.

ప్రదేశం: ఖమ్మం, తేది: 08-12-2025 సం/- అధీకృత అధికారి, భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.

## బీఆర్ఎస్ ర్యాలీలో కాంగ్రెస్ ప్రచారం

**మాలోత్ బలరాం గెలిపించాలని**
**మాజీ మంత్రి వనమా ర్యాలీ**
**కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీరా మంగ్యా ప్రచారం**
**నందాతండాలో విచిత్ర ఘటన**
**కాంగ్రెస్ అభ్యర్థిని చూసి అవాక్కయిన గ్రామస్తులు**
**చెవులు కొరుక్కుంటూ**
**ర్యాలీలో కొనసాగిన స్థానికులు**





**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి,డిసెంబర్8(నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలవేళ చిత్ర విచిత్ర సన్నివేశాలు ఘటనలు చోటు చేసుకుంటున్నాయి తాజాగా చుంచుపల్లి మండల పరిధిలోని నందతండ పంచాయతీలో హౌసింగ్ బోర్డ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో విచిత్ర ఘటన చోటుచేసుకుంది. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరుల నిలిచిన మాలోత్ బలరాం నాయకులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు భారీ జన సమూహంతో ప్రచార ర్యాలీ నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ వద్ద కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అజ్మీర మంగ్యా ర్యాలీలో ఉన్న నందా తండా వాసులకు నమస్కరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. టిఆర్ఎస్ పార్టీ ర్యాలీలో వస్తున్న గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అజ్మీర మంగ్యాను చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. గ్రామస్తులు ఒకరికొకరు చెవులు కొరుక్కుంటూ చిరునవ్వుతో ర్యాలీలో కొనసాగారు. మంగ్యా సైతం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుకు దండం పెట్టి అభివాదం చేశారు. కాగా మంద తండా గ్రామపంచాయతీ రాజకీయాలలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల వేల ఇంకెన్ని చిత్రవిచిత్రాలు చూడాల్సి వస్తుందోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

IKF Home Finance
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఎక్వినాక్స్ బై ఫీనిక్స్- టవర్ 3, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, రాయిదుర్గం, గచ్చిబౌళి, హైదరాబాద్, తెలంగాణ- 500081

స్థిరాస్తి కొరకు స్వాధీనత ప్రకటన ((అనుబంధం 4) రూల్ 8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ IKF హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకముందు "IKF" గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు (దిగువ తెలియజేయబడిన పేర్లు)లను నోటీసు సందు తెలియజేయబడిన బకాయి మొత్తమును మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒకవేళ జరిపినట్లయితే "IKF" వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు ఎల్ఏఎన్ | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | Lan :- LNNZB02823-240009533 1. చిలివేరి గంగాధర్ 2. లావణ్య చిలివేరి నివాసం: ఇం.నెం. 3-74, విఠలేశ్వర్ మందిర్ సమీపాన, చందూర్ (గ్రా), వర్ని (మం), నిజామాబాద్, చందూర్ బి. O1, నిజామాబాద్, తెలంగాణ, (భారతదేశం)- 503206 | తెలంగాణ- 503206, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు సబ్ జిల్లా బోధన్ అధికార పరిధి క్రింద జిల్లా పరిషత్: నిజామాబాద్, మండల పరిషత్: చందూర్, చందూర్ జీపి పరిధిలోని నిజామాబాద్, వర్ని, చందూర్ మండలం, చందూర్ గ్రామం వద్ద ఉన్న అస్సెస్‌మెంట్ నెం. 435, జి.పి.ఇం.నెం. 3-74 గల ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ గృహం మరియు దానిపై నిర్మించబడిన భవనముతో పాటు ప్లాట్ ఏరియా: 2339.37 చ.అ.లు లేదా 259.93 చ.గ.లు లేదా 217.32 చ.మీ.లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా: 796.25 చ.అ.లు గల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గుజ్జల గంగయ్య మరియు గంగాధర్ ఇల్లు, దక్షిణం: మాడస్తా గంగాధర్ ఇల్లు, తూర్పు: మాడస్తా భీమయ్య ఇంటి తర్వాత సొంత జిపి రోడ్డు, పశ్చిమం: కుమ్మరి సాయిలు ఓపెన్ ప్లేస్. | 26.09.2025 రూ.14,91,089/- (రూపాయలు పద్నాలుగు లక్షల తొంభై ఒక్క వేల ఎనభై తొమ్మిది మాత్రమే) | 03.12.2025 |

సం/-
ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ అధీకృత అధికారి
తేది: 03.12.2025 ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## అందుబాటులో ఉండి సేవలందిస్తా

**ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి**

**వాయిలసింగారం సర్పంచ్ అభ్యర్థి ఆకారపు ముత్తయ్య**



**కోదాడ/అనంతగిరి ( నినాదం):** ఈనెల 14న జరిగే ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆకారపు ముత్తయ్య తెలిపారు.... ఈ మేరకు సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలందరూ తమపై విశ్వాసంతో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సర్పంచ్ గా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## బోనం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**మహాదేవపూర్ డిసెంబర్8 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు లోని శ్రీ మల్లికార్జున స్వామి బోనాల జాతరలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శైలజ దంపతులు స్వామివారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడి ని ప్రార్థించినట్లు వారు వివరించారు. మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆలయ నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వప్న తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం : ఎసిపి తిరుపతిరెడ్డి**



**పాలేరు డిసెంబర్ 08 ( నినాదం) :** ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీ నాయకులతో నేలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎసిపి తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు ఎలాంటి ర్యాలీలు చేయాలన్న ముందస్తుగా అనుమతి తీసుకోవాలని రూట్ మ్యాప్ తీసుకోవాలని ఏదైతే రూట్ మ్యాప్ ఇచ్చారో అదే ప్రకారం ర్యాలీలు చేయాలని ప్రతి ఒక్కరికి పర్మిషన్ ఇస్తామని అన్నారు.ఎక్కడైనా గుంపులు గుంపులుగా ఉండవద్దని ఉంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ర్యాలీలు కూడా నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పోలింగ్ రోజు గుంపులు గుంపులుగా ఉండొద్దని పోలింగ్ ఏజెంట్ల లిస్టు ముందే ఇవ్వాలని ఏజెంట్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటకు వెళ్ళవద్దని బయటికి వెళ్లేవారు ఉండవద్దని మొబైలు అనుమతి లేదని చెప్పారు. గెలిచిన వెంటనే ర్యాలీలు చేయకూడదని మూడు రోజుల తర్వాత అనుమతులు ఇస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్,నేలకొండపల్లి ఎస్ఐ పి. సంతోష్, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎన్నికల అధికారులు, పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,

అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని భౌతికముగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి బాకి కనకవ్వ ఇం.నెం 17-2-30, రంగదంపల్లి, సిద్దిపేట, 502375, రంగదంపల్లి, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502375 ....రుణగ్రహీత. 2. శ్రీ బాకీ కనకయ్య సహ-రుణగ్రహీత ఇం.నెం. 2-30ఎ, రంగదంపల్లి, సిద్దిపేట, 502375, రంగదంపల్లి హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502375. శ్రీ బాకి రమేష్ ఇం.నెం. 17-2-30, రంగదంపల్లి, సిద్దిపేట, 502375, రంగదంపల్లి, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502375 సహ-రుణగ్రహీత-2. రుణ నెం. AP/WGL/SDPH/A000000035. | 31.07.2024 మరియు రూ.10,16,160/- (రూపాయలు పది లక్షల పదహారు వేల నూట అరవై మాత్రమే) | 08-12-2025. Rs.12,58,600/- | 06-12-2025 |
| | ఆస్తి వివరణ: జి.పి.రంగదంపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి వద్ద సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (అర్బన్) మరియు జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట్ అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ రూరల్ మండలం, రంగదంపల్లి గ్రామం వద్ద ఉన్న 600-00 చ.గ.లు లేదా 501-66 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి డోర్ నెం. 17-2-30 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బాకి నర్సింలు ఇల్లు. పశ్చిమం: పుల్లూరి యాదయ్య ఇల్లు. ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు. దక్షిణం: కాలువ. | | | |
| 2 | 1. శ్రీ ముత్యాల కరుణాకర్ ఇం.నెం 17-2-19/1, రంగదంపల్లి, సిద్దిపేట, 502375, రంగదంపల్లి, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502375. ...రుణగ్రహీత, 2. శ్రీమతి ముత్యాల లక్ష్మి ఇం.నెం. 2-57, రంగదంపల్లి, సిద్దిపేట, 502375, రంగదంపల్లి, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502375 ...సహ-రుణగ్రహీత. LAN: AP/WGL/SDPH/A000000028&CO/CPC/CPCO/A000000230. | 31.07.2024 మరియు రూ.11,25,260/- (రూపాయలు పదకొండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై మాత్రమే) | 08-12-2025. Rs.12,98,947/- | 06-12-2025 |
| | ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్, తెలంగాణ, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ మున్సిపాలిటీ మరియు రంగదంపల్లి గ్రామం వద్ద ఉన్న 100.0 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 17-2-19/1 గల ఇంటిలోని ఖాళీ ప్రదేశం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 9 అడుగుల వెడల్పు లేన్. పశ్చిమం: దబ్బెడ శ్రీనివాస్ ఇల్లు. ఉత్తరం: దబ్బెడ శ్రీనివాస్ ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఇరేని లక్ష్మయ్య ఇల్లు & ఓపెన్ ప్లేస్. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జికి లోబడి ఉండును.

ప్రదేశం: కరీంనగర్, తేది: 09-12-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# అభివృద్ధిని కాంక్షించే అభ్యర్థులను గెలిపించండి




**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్8(నినాదం):** "మేరా నామ్ వనమా నాయక్.. హమారా పార్టీ బిఆర్ఎస్.. గిరిజనులు, లంబాడీల అభివృద్ధికి నా ఆఖరి శ్వాస వరకు కృషి చేస్తా... స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిని కాంక్షించే బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి.. నియోజకవర్గంలో ఏ గల్లీని, ఏ రోడ్డును అడిగినా వనమా పేరు చెబుతాయి.. తండాలను పంచాయతీ చేసి వారి పాలన వారే చేసుకునేలా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే.." అని మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని నందాతండా సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం నాయక్, చుంచుపల్లి తండా సర్పంచ్ అభ్యర్థి మాలోత్ రాజాతో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. డప్పు మేళాలతో, డాన్సులు వేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల పొలిమేరల నుంచి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును, పార్టీ నాయకులను మేళ్ల తాళాలతో స్వాగతం పలుకుతూ గ్రామాల్లో మీద వీధిన ప్రచారాన్ని నిర్వహించారు.

అనంతరం వనమా మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధి టిఆర్ఎస్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. ప్రతి గల్లీ రోడ్డును కూడా సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కబ్జాలు, భూ దందాలు తప్ప తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దగా చేసిందని, ఏ మొహం పెట్టుకొని మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందో వారికే తెలియాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వస్తున్న ఆదరణ చూసి మిగతా పార్టీల అభ్యర్థులు తోక ముడుచుకొని ఇళ్లకే పరిమితమవుతున్నారని, ఈ ఎన్నికల్లో కొత్తగూడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల చంద్రశేఖర రావును తిరిగి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదాలు తోనే తాను గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి మున్సిపల్ చైర్మన్ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని అలాగే రాష్ట్ర మంత్రిగా పనిచేశానని గుర్తు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో తన హయాంలో ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. పట్టణంలోని ఏ బస్తీని, పల్లెల్లో ఏ వీధిని అడిగినా అభివృద్ధి విషయంలో తన పేరే చెబుతాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగిన సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థులు నిస్వార్థంగా పనిచేసేందుకు ముందుకు వచ్చారని, అలాంటి వారిని ఎన్నికల బరిలో నిలిపామని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వనమా జీప్ లో నిలుచుని ప్రజలకు అభివాదం చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వనమా రాఘవేంద్రరావు ప్రజలతో కలిసి డప్పు మేళాలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు బట్టు మంజుల, నవతన్ తదితరులు పాల్గొన్నారు.

ఏ గల్లీని, ఏ రోడ్డును అడిగినా వనమా పేరు చెబుతాయి..
తండాలను పంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ దే..
మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు
నందాతండా, చుంచుపల్లి తండాలో విస్తృత పర్యటన
బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని ప్రచారం చేసిన వనమా...

# మొదటి విడత జీపీ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు

ఎన్నికల నిర్వహణకు 1384 మంది సిబ్బంది నియామకం: పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మొదటి విడత బోధన్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 11 మండలాల్లో 1084 గ్రామపంచాయతీ 1642 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల కోసం 268 పోలింగ్ కేంద్రాల్లో 2,61,210 మంది ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ఇందుకు గాను సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికలు నిర్వహించే ప్రాంతాల్లో మూడు చెక్ పోస్ట్ లను ( సాలూర, కండ్‌గావ్, పోతంగల్ ) ఏర్పాటు చేసి నిర్విరామంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు లిక్కర్ మొత్తం 361.46 లీటర్లు సీజ్ చేయడం జరిగింది, వాటి విలువ దాదాపు 2,56,985 అని తెలిపారు. బోధన్ డివిజన్ పరిధిలో బైండోవర్ లు మొత్తం 183 మందిని సంబంధిత తహసీల్దార్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగిందని సిపి పేర్కొన్నారు. బోధన్ డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ఉల్లంఘించిన టువంటి వారిపై మూడు కేసులు నమోదు చేయడం జరిగింది . ఎడపల్లి , బోధన్ రూరల్ , కోటగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలోని మొత్తం 10 గన్ లైసెన్స్ కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా ఆరుగురు డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా నాలుగు గన్ లైసెన్స్ బ్యాంకులకు సంబంధించినవని తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1384 మందిని సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన

# అభివృద్ధిని గెలిపించండి

- పువ్వాడ వ్యక్తిగత కార్యదర్శి రవికిరణ్



**ఖమ్మం, డిసెంబర్ 8(నినాదం ):** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తమ గ్రామంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని పువ్వాడ వెతికత కార్యదర్శి రవికిరణ్ అన్నారు. సోమవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం వేపకుంట్లలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పారుపల్లి రమాదేవి గెలుపు కోసం ఆయన ఇంటికి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న తమ గ్రామం అభివృద్ధిలో మాత్రం గతంలో వెనకబడి ఉందని, కానీ నేడు మాజీ మంత్రి పువ్వాడ చేసిన అభివృద్ధి పనులతోనే తమ గ్రామంలో ఏ వీధి చూసినా ఆయన చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నా యని అన్నారు. మాజీ మంత్రి బలపరిచిన పారుపల్లి రమాదేవిని గెలిపించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పారుపల్లి రాజా, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రెండేళ్లలో రూ. 130 కోట్ల

# అభివృద్ధి పనులు చేశా

ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి అర్బన్ నియోజకవర్గంలో రెండేళ్ల కాలంలో రూ.130 కోట్ల అభివృద్ధి పనులు చేశానని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యేగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన సోమవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని దేవుళ్ళపై ఒట్టేసి మాటతప్పిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలేల పరిస్థితి ఘోరంగా తయారైందని, కనీసం అధికార పార్టీ ఎమ్మెల్యేలకు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తుందని మండిపడ్డారు. నగరంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు 650 లేఖలు ఇచ్చానని, ఇప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో నగరంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేక పోయారని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో
కాపు సీతాలక్ష్మి ముమ్మర ప్రచారం




**కొత్తగూడెం,డిసెంబర్8(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేపట్టారు.ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు గెలుపు కోసం ఓటర్లను అభ్యర్థించారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సం క్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిం చారు. 6 గ్యారంటీలు 420హామీలు,ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో హామీ లు ఇచ్చి గద్దెనెక్కి అవి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ప్రశాంతినగర్ సర్పంచ్ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు సీరియల్ నెం.1 ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న నగేష్ గ్యాస్ పోయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందిస్తా..

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాప ఆదినారాయణ కు మద్దతు పలుకుదాం
వివి పాలెం ప్రచారంలో ఏం సి చైర్మన్ హనుమంతరావు




**ఖమ్మం, (నినాదం ):** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకంలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సొంతమని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వివి పాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాపా ఆదినారాయణలు అన్నారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధి రఘునాధపాలెం మండలం వివి పాలెం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం అయినా అవి గ్రామంలో అర్హులైన అందరికీ అందే విధంగా, తాము ముందు ఉంటామని అన్నారు. గతంలో సర్పంచ్‌గా చేసిన కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత సమాజాన్ని నిర్మిద్దాం..

వావిలాల రాజశేఖర్ శర్మ
స.హ చట్టం ఉద్యమకారుడు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 8 (నినాదం)** సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో పశుపతాస్త్రం అని ఈ ఆయుధంతో అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని సమాచార హక్కు చట్టం ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్‌శర్మ ఒక ప్రకటనలో కోరారు.ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు లంచాలు అడిగితే ఇవ్వద్దని సమాచార దరఖాస్తులు వేసి తమ పనులు చేసుకోవాలని సూచిం చారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ సమాచారాన్ని సేకరించి ప్రభుత్వ పథకాలలో వచ్చే నిధులు, ఖర్చులు వంటి వివరాలు తెలుసుకోవచ్చని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలలోని ప్రతి సమాచారాన్ని సేకరించి నిధుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు నని తెలిపారు.సహ చట్టం వచ్చిన పుటినుండి అనేక కుంభకోణాలు వెలుగు చూశా యని ప్రతిపౌరుడు ఈస.హాచట్టాన్ని వినియోగించుకోవాల న్నారు స.హ చట్టం దరఖాస్తులకు అధికారులు వెంటనే స్పందించి అడిగిన సమాచారాన్ని తమ వద్ద ఉన్న సమా చారాన్ని సకాలంలో ఇచ్చి అవినీతి రహిత సమాజానికి తమ వంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు కనిపించే విధంగా ఆ కార్యాలయంలో పనిచేసే అధికారుల జీతభత్యా లకు జమా ఖర్చులకు సంబంధించిన సెక్షన్ (4)1బి దస్త్రాలను సక్రమంగా నిర్వహించడం లేదని విచారం వ్యక్తం చేశారు.

# వారం రోజుల్లో 150 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

మందుబాబులకు రూ.13.32 లక్షల జరిమానా
21 మందికి జైలు శిక్ష



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు సబ్ డివిజన్ ల పరిధిలో గడిచిన వారం రోజుల్లో 150 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మందుబాబులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచగా రూ. 13,32,000 జరిమానా విధించినట్లు సిపి తెలిపారు.డిసెంబర్ 1 నుంచి 8వరకు ఈ కేసులు నమో దయ్యాయని అందులో 21మంది మోతాదుకు మించి తాగడం, రెండోసారి పట్టుబడటంతో జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.వాహనాదారులు వాహనానికి, సంబం ధించినటు వంటి, పత్రములు సక్రమంగా తమ వద్ద ఉంచుకోగలరు అని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులు



**కొత్తగూడెం,డిసెంబర్8(నినాదం):** స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయకాలనీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు పోకల శ్రీలత, దారావత్ మంజు, దారావత్ నాగ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి, ఊకంటి గోపాల్ రావు, జెబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఈ పరిణామం నియోజకవర్గ వ్యాప్తంగా ఉండనున్నదన్న చర్చ జరుగుతోంది.కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, గౌస్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం) :** పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. రైల్వే స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. రికవరీ చేసిన ఫోన్లను సోమ వారం బాధితులకు అప్పగించారు. ఇందుకోసం కష్టపడిని సిబ్బంది సుప్రియ, సురేందర్, గురూదాస్ సలాద్దీన్‌లను ఆయన అభినందించారు.

# 21న జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. రాజగోపాల్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం):** ఈనెల 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సదన్ చైర్మన్ జీ. రాజగోపాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం ఖమ్మంలోని న్యాయ సేవా సదన్‌లో ఇంచార్జ్ కార్యదర్శి ఎం. కల్పన అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసులకు వేగంగా శాశ్వత పరిష్కారం అందించడమే లక్ష్యంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, చెక్ బౌన్స్, బ్యాం కు, కుటుంబ (భార్యాభర్తలు), సివిల్ తదితర కేసులు లోక్ అదా లత్‌లో పరిష్కరించనున్నట్లు వెల్ల డించారు.మోటార్ ప్రమాద కేసుల్లో ఇన్సూరెన్స్ కంపెనీలు మానవతా దృక్పథంతో స్పందించి బాధితులకు త్వరితగతిన నష్టపరిహారం అందించేందుకు సహకరించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల విలువైన సమయం, డబ్బు ఆదా అవుతాయని, దీనిలో ఇచ్చే తీర్పు అంతిమమై అప్పీలకు అవకాశం ఉండదని తెలిపారు. సివిల్ కేసుల్లో రాజీ పడితే చెల్లిం చిన కోర్టు ఫీజు తిరిగి లభిస్తుంద న్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చట్టంపై అవ గాహన లేని వారికి సత్వర న్యాయం అందించడమే లోక్ అదా లత్ ప్రధాన ఉద్దేశ మని చెప్పారు. లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు పక్షాలూ లాభపడతాయని పేర్కొ న్నారు.ఇప్పటి వరకు 695 క్రిమిన ల్ కేసులు, 450 చెక్ బౌన్స్ కేసులు, 100 బ్యాంకు కేసులు,150 దాంపత్య వివాదాలు,180 మోటార్ ప్రమాద కేసులు, 295 సివిల్ దావాలు, ఇతర కేసులు 2,000 వరకు గుర్తించినట్లు వివరించారు. ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, వెంకటేశ్వం రావు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు గంగాధర్, సీతారామారావు, రాము, గుప్తా, పోలీసులు, సంస్థ ప్రతినిధు లు పాల్గొన్నారు.

# లంచాలకు నో చెప్పండి

1064 కి కాల్ చేయండి.




**ఖమ్మం ప్రతినిధి,(నినాదం):** 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతిని నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవినీతి నిరోధక పోస్టర్లు, అవినీతి నిర్మూలన నినాదంతో రూపొందించిన క్యూ.ఆర్. కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, ఉద్యోగులు, అధికా రులు తమ విధి నిర్వహణలో పూర్తిజవాబుదారి తనంతో, బాధ్య తాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నిబద్ధతతో పనిచేస్తే ప్రజల విశ్వాసం మరింత పెరుగు తుందని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలంటే ప్రతి ఉద్యో గి తన పాత్రను సమర్థంగా నిర్వర్తిం చాలని అన్నారు.ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రజలను ఎవరు లంచం కోరినా వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో పనిచేయించుకోవడం ప్రజల మౌలిక హక్కు అని, ఆ హక్కును లంచంతో కొనవద్దని స్పష్టం చేశారు. ఏ పని కోసం ఒకరూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.అవినీతి, అక్రమాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీబీఆర్ డీఎస్పీ వై.రమేష్, సీఐబి. బాలాజీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు బంద్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 08 (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాం తంగా, సజావుగా నిర్వహిం చేందు కు ఖమ్మం పోలీస్ కమిషన రేట్ పరిధిలోని ఆయా మండలాల లో మద్యం విక్రయాలపై నిషేధం విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీ లలో మూడు విడత లుగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యల భాగంగా మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. డిసెంబర్ 11న జరిగే మొదటి విడత ఎన్నికలకు సంబం ధించి డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 11న ఎ న్నికలు ముగిసి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు కొణిజర్ల, రఘునా థపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మం డలాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని తెలిపారు.అదేవి ధంగా డిసెంబర్ 14న జరిగే రెండో విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14న ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి,ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమ లాయపాలెం మండలాల్లో మద్యం విక్రయాలపై నిషేధం కొనసాగుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 17న జరిగే మూడో విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 15 సాయం త్రం 5గంటల నుంచి డిసెంబర్ 17న ఎన్ని కలతో పాటు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ముగిసే వర కు ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల్లో మద్యం విక్రయాలు నిలిపివేయాలని స్పష్టంచేశారు.

మద్యం దుకాణాలతో పాటుఆయా తేదీల్లో వైన్ షాపులు, బార్లు, మ ద్యం సరఫరా చేసే రెస్టారెంట్లను కూడా పూర్తిగా మూసివేయాలని ఆదేశించామని సీపీ చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఈ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అ తిక్రమించి ఎవరైనా మద్యం విక్ర యాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించిన సునీల్ దత్, ఎన్నికలని బంధనలకు అనుగుణంగా ప్రజలు, వ్యాపా రస్తులు సహకరించాలని కోరారు.

# ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి పాటించాలి

## నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 8 ( నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిబద్ధతతో నిర్వహించడం ప్రతి ఎన్నికల సిబ్బంది బాధ్యత అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన ఎన్నికల నిర్వహణ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.అధికారులు, సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఎన్నిక నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, విధుల్లో నిష్పాక్షికత, బ్యాలెట్ బాక్సులు నిర్వహణ, బ్యాలెట్ ఓటింగ్ పద్ధతులు, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను పూర్తి స్థాయిలో అర్థం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ, ఎలాంటి అంతరాయం లేకుండా ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది తమ పాత్ర ఎంత ముఖ్యమో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న ప్రతిదాన్ని ప్రాక్టికల్‌గా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో చిన్న తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉన్నందున ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి ముందుకు సాగాలని సూచించారు. కేంద్రాల వద్ద వృద్ధులు, వికలాంగులు, గర్భిణీల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, క్యూలైన్‌ల నిర్వహణలో శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెలుతురుతో కూడిన గదుల్లో ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా అన్ని మౌలిక వసతులు కల్పన చేయాలని కలెక్టర్ సూచించారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియను చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణ తరగ తుల్లో పాల్గొన్న అధికారులను సమయపాలన, క్రమశిక్షణ, నిష్పక్షపాత ధోరణితో గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఎన్నికల సిబ్బందికి పిలుపునిచ్చారు.ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రక్రియను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అనుమతి ఇచ్చిన ఏజెంట్లను మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలను సజావుగా నిర్వహించి, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టి ఎన్నికల విజయం సాధించిన వార్డు సభ్యుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించి ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను కూడా అదే రోజు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనివార్య కారణాల వల్ల గెలిచిన అభ్యర్థులు అందుబాటులో లేకుంటే మరుసటి రోజు సర్పంచ్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# చెర్వుమదారం పంచాయతీ పీఠం కాంగ్రెస్ పార్టీదే: సర్పంచ్ అభ్యర్థి ఎడవల్లి శ్రీను



**పాలేరు డిసెంబర్8 (నినాదం ):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని నేలకొండపల్లి మండలంలోని చెర్వుమదారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎడవల్లి శ్రీను తెలిపారు.సొమావారం ఆయన పార్టీ శ్రేణులు, మద్దతుదారులతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఆరు గ్యారంటీల అమలు,ఉచిత విద్యుత్, సన్నబియ్యం,కల్యాణ లక్ష్మి,వరి మద్దతు ధర,బోనస్, రుణమాఫీ,మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి పథకాలు అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు. గ్రామంలోని 12 వార్డులతో కలిపి మొత్తం 4029 మంది ఓటర్లు ఉన్నారని,ప్రతి వార్డులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం,సీసీ రోడ్లు,సైడ్ డ్రెయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు వెన్నుపూస సీతారాములు, నేల్లూరి భద్రయ్య, కోడాలి గోవిందరావు, వి నాగేశ్వరరావు,బి లక్ష్మీనారాయణ, సూరెపల్లి రవి, నందిగామ రవి, ఎడవెల్లి సైదులు, నందిగామ సత్యం, యకదనం నాగేశ్వరావు, ఆశీస్సులతో సర్పంచ్ గా గెలవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

**వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన**

**కొన్ని కంపెనీలు రాష్ట్రాన్ని వీడాయి**

**ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది**

**ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం**

**ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు**




**అమరావతి,డిసెంబర్8(నినాదం):** వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు. ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివ్యూ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ÷వ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కవ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్ధ సంవత్సరం అలాగే 2వ త్రైమాసికం ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామనీ వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి అదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రకాశం జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు లారీలు ఢీకొని ఒకరు దుర్మరణం**



**ఒంగోలు, డిసెంబర్ 8(నినాదం):** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెస్త వారిపేట మండలం పెంచికల పాడు వద్ద రెండు లారీలు ఢీకొడ నంతో డ్రైవర్ సజీవ దహనమ య్యాడు. టమాటా లోడ్‌తో వస్తున్న మినీ లారీ, ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరి గింది. రెండు లారీలు ఢీకొన దంతో ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో అందులోని డ్రైవర్ మంటల్లో కాలి మరణించాడు. ధర్మవరానికి చెందిన కుంపటి శేషయ్య అనే వ్యక్తి.. టమాటా లోడ్‌తో లారీలో అనంతపురం నుంచి రాజమం డ్రికి వెళ్తున్నాడు. బేస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న లారీ టైరు పేలిపోవడంతో అదు పుతప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ బోల్తా పడగా.. ట్యాంకర్ లారీ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఆయిల్ ట్యాంకర్ లారీ డ్రైవర్ పైడికొండల దుర్గారావు(40) అందులోనే ఇరు క్కుపోయాడు. అతను బయటకు వచ్చేందుకు ప్రయత్నించినప్ప టికీ.. లారీలో మంటలు వ్యాపించి సజీవదహనమయ్యాడు. మృతుడి స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి. దుర్గారావు సోమవారం విశాఖ సమీపంలోని పరవాడ వద్ద చమురును లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఓ సిమెంటు పరిశ్ర మలో అన్‌లోడ్ చేసేందుకు వెళు ్తండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూ రు అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

# సబ్సిడీ రుణాల మంజూరులో నిర్లక్ష్యం

**ఏపీఐఐసీ భవనం వద్ద ఆందోళన**

**నల్ల కండువాలతో ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల నిరసన**




**మంగళగిరి, డిసెంబర్ 8(నినాదం):** ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీల ద్వారా రుణాలు మంజూరు చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021వ సంవత్సరం నుండి 2025 వ సంవత్సరం వరకు 100 శాతం సబ్సిడీలు మంజూరు చేయకపోవడంతో గత ఐదు రోజుల నుండి ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆధ్వర్యంలో ఏపీఐఐసీ భవనం వద్ద ఆందోళన చేపట్టారు. నల్ల కండువాలతో సోమవారం ఆందోళన తీవ్రత పెరగడంతో ఏపీఐఐసీ భవనం లోపలకు పోనివ్వకుండా గేటు వద్దే పోలీసులు నిలిపియడం జరిగింది. దీంతో ఎస్సీ ఎస్టీ మహిళ, పురుషుల పారిశ్రామికవేత్తలు గేటు వద్దే మెడలో నల్ల కండువాలు వేసుకొని ఆందోళన చేస్తున్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు గత ఐదు సంవత్సరాల నుండి ఇవ్వవలసిన సబ్సిడీలు ఇచ్చేంతవరకు ఇక్కడే ఉంటామని కూర్చున్నారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు లారీలు, ట్రాక్టర్లు, టిప్పర్లు తీసుకోవడం జరిగింది. బ్యాంకులకు కట్టవలసిన ఈఎంఐలు చెల్లించకపోవడంతో వాహనాలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ అప్పులు పుట్టక, తినడానికి తిండి లేక పస్తులతో అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఏపీఐఐసీ భవనం గేటు వద్ద ఆందోళన చేస్తూ 100? సబ్సిడీలు ఇస్తారా? లేక ఆత్మహత్యలు చేసుకోమంటారా అంటూ రోదిస్తున్నారు. గత నాలుగు రోజులుగా భవనం ఎదుట కూర్చోవడం జరిగిందని, పారిశ్రామికవేత్తలు ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా 200 మంది పైగా రావడంతో పోలీసులు లోపలికి పోనివ్వకుండా అడ్డగించడంతో గేటు వద్ద కూర్చొని ఆందోళన చేస్తున్నారు. కట్టు బట్టలతో పారిశ్రామికవేత్తలంతా తాడోపేడో తేల్చుకోవడానికి ఇక్కడకు వచ్చారు. ఇచ్చేంతవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని ఆందోళన చేస్తూ నినాదాలు చేస్తున్నారు. ఎం ఎస్ ఎం ఈ ఓ ఎస్ డి వచ్చి చర్చలు జరిపినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. చర్చల్లో ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు కంపెనీలకు 100? సబ్సిడీలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఆధారాలతో సహా తమ దగ్గర ఉన్నాయని చూపించారు. అయితే ఓ ఎస్ డి మాత్రం అలాంటిదేమీ జరగలేదని మాట్లాడుతుండగా ఒకసారిగా అంతా లేచి జరిగిందని, ఫోన్ లో ఉన్న సమాచారాన్ని చూపించడం చేశారు. దీంతో ఓ ఎస్ డి ఏమి చేయలేక ఒక గంట తర్వాత మాట్లాడదామని చెప్పి వెళ్ళిపోయారు. గత నాలుగు రోజులుగా ఇక్కడే ఉంటూ నిరసన తెలియజేస్తున్న నాగలక్ష్మి అనే మహిళ శ్రామికవేత్త సోమవారం స్పృహ తప్పి పడిపోయింది. దీంతో కాసేపు పోలీసులు హడావుడి చేశారు. అయితే నిమ్మరసం, మంచినీళ్లు తాగడం వల్ల మరలా లేసి కూర్చుంది. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలు 100 శాతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కే జీవన్ సాగర్, కే రాధిక ఏపీఐఐసీ భవనం వద్దకు వచ్చి మద్దతు తెలియజేశారు. పాలక పార్టీలు వైసీపీ అయిన, కూటమి ప్రభుత్వమైన దళిత, ఎస్టీలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. 100? సబ్సిడీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు

**సిఎం అయిన నాటి నుంచి ఇదే వరస**

**పెట్టుబలు పేరుతో ప్రజలకు కుచ్చుటోపి**

**సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు**

**బివిరాఘవులు ఎద్దేవా**




**విశాఖపట్టణం,డిసెంబర్8(నినాదం)** రాష్ట్రం పారిశ్రామికంగా శరవేగంగా ముందుకెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటీయూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులు మాట్లాడారు. గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డాలర్లన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024-2029నాటికి 500 బిలియ న్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు. ఆదానీ కోసమో టాటా కోసమో కాదని, రాష్ట్రం కోసం నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ప్రపంచంలో ఉపాధి సృష్టించగల ఫుట్‌వేర్, గార్మెంట్, టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికే సేకరించిన భూములపై పరిశ్రమలు పెట్టేందుకు కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం సలహాఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం భూములు ఇవ్వాలే తప్ప అది ఆ భూములిచ్చే రైతులకూ ఉపయోగపడాలన్నారు. చంద్రబాబు పాలనలో ఏపి అభివృద్ధి సాధిస్తుందన కబుర్లు నిజం కావనీ, తెలంగాణ విడిపోయిన తర్వాత ఆ రాష్ట్రం కూడా అభివృద్ధి అయ్యిందేమీ లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, గుజరాత్, యూపి దేశంలో ముందుకెళ్తున్నాయి కానీ ఎక్కువ కాలం చంద్రబాబు సిఎంగా ఉండి ఇంకా కబుర్లు చెప్పడం సరైంది కాదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇంకా దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికే యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం చేస్తున్నాయని మండిడ్డారు. ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెబుతూనే ఎ÷-లాంట్‌కి అన్ని నాశిరకం ముడిపదార్థాలే సరఫరా చేస్తుందని సున్నపురాయయి, ఇనుపు ఖనిజం, పె÷-లలెట్స్ అన్నీ నాశిరకమేనన్నారు. నాణ్యత ఉక్కు ఉత్పత్తి చేయలేకపోతున్నారంటూ నింద మోపడం సరికాదన్నారు. ఉద్యోగులను నైతికంగా దెబ్బతీసే కుట్రలను యాజమాన్యం కొనసాగిస్తుందని నాలుగునెలల జీతాలు రూ.400కోట్లు బకాయి పెట్టిందన్నారు. ఇలా పొగపెట్టి పొమ్మనేలాగ చేస్తుంటే అనివార్యంగా ఉద్యోగులు బయటకు పోతున్న స్థితి నెలకొందన్నారు. నిర్వాసితుల భూమిని ఎ÷-లాంట్ కోసం ఇచ్చారని దీంట్లో వేల ఎకరాలు ఉపయోగంలో లేదని, 8వేల మందికి ఇంకా ఉపాధి కూడా ఇవ్వలేదని భూమైనా ఇవ్వండి, ఉపాధైనా కల్పించండని నిర్వాసితుల డిమాండ్ న్యాయమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితుల సమస్యను పరిష్కరించడానికి చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు.

**కీలక రంగాల్లో ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి : విమానయాన సంక్షోభంపై రాఘవులు**

కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమాన యాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నామన్నారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని రాఘవులు ఎద్దేవా చేశారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసిందని ఇండిగో వాటిని అమలు చేయలేదన్నారు. అయినా కేంద్రం తగిన రీతిలో స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా? అని ప్రశ్నించారు. ఇదే అదనుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమవుతుందన్నారు.

# వివాదాస్పదంగా ఎన్టీఆర్ సర్కిల్


**-వాజ్‌పేయ్ పేరు పెట్టాలని బిజెపి నేతల పట్టు**

**-ఇరువర్గాల పోటాపోటీ ధర్నాలు**

**మచిలీపట్నం,డిసెంబర్8(నినాదం):** కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ఎన్టీఆర్ సర్కిల్ వివాదాస్పదంగా మారింది. గత రెండు రోజుల క్రితం హౌసింగ్ బోర్డు రింగ్‌కు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ అని బీజేపీ నేతలు నామకరణం చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సోమవారం అదే రింగ్‌లో వాజ్‌పేయి విగ్రహా శంకుస్థాపనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వాజ్‌పేయి పేరు పెట్టడాన్ని తెలుగుదేశం నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు రింగ్‌లో కూర్చుని నిరసన తెలిపారు అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్. గతంలోనే హౌసింగ్ బోర్డు రింగ్ సెంటర్‌ను ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణ చేస్తూ మున్సిపాల్టీలో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని మున్సిపాల్టీలో తీర్మానం చేసింది అప్పటి పాలకవర్గం. ఎన్టీఆర్ సర్కిల్‌గా ఉన్న ఈ సెంటర్‌ను.. వాజ్‌పేయి సర్కిల్‌గా ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. వాజ్‌పేయి సర్కిల్‌గా పెట్టవద్దని తెలుగు తమ్ముళ్ల ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో హౌసింగ్ బోర్డ్ రింగ్‌కు వచ్చి బీజేపీ నేతలు కూడా పోటాపోటీగా నిరసన తెలిపారు. ఇప్పుడు ఈ వివాదం మచిలీపట్నంలో చర్చనీయాంశంగా మారింది.

# గంగవరం పోర్టు వద్ద మత్స్యకారుల ధర్నా

**-బకాయిలు చెల్లించాలంటూ ఆందోళన**




**విశాఖపట్టణం, డిసెంబర్ 8(నినాదం):** గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు సోమవారం ఆందోళన చేపట్టారు. తమకు రావల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ . నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. గంగవరం పోర్టు గేటును తీసి లోపలికి వెళ్లడానికి మత్స్యకారులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇవ్వడానికి ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది? కానీ వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేసింది. అయితే పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయంటూ ?. అధికారులు సాకులు చెబుతున్నారని తమ బకాయిలను ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం కార్మికులంతా గేటు వద్దకు వచ్చారు. అప్పటికే పోలీసుల బలగాలు అక్కడున్నాయి. కార్మికుల ధర్నా తీవ్రతరం కావడంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

## రైతుల సంక్షేమమే
# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు**

**ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**



**విజయనగరం,డిసెంబర్8(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని, రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా కట్టుబడి ఉందని ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. వేపాడ మండలం కేజీపూడిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ పంటకు సరైన మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రైతు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోపే చెల్లింపు నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని స్పష్టం చేశారు. దళారులకు అవకాశం లేదు : దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీంతో రైతులకు పూర్తి లాభం చేకూరుతుందని కోళ్ల లలిత కుమారి తెలిపారు. అధికారులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని వెంటనే సేకరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ స్వాతి, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ సర్పంచ్ గోలగాని కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, జగదీశ్ పరవాడ, బూత్ ఇంచార్జ్ మమ్ములూరి సూర్యనారాయణ, సింహాద్రి, సత్తిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు రొంగలి పోలినాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు, స్థానిక అధికారులు, వరి రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 16 నుంచి తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల,డిసెంబర్8(నినాదం):** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 76, తెలంగాణలో 57, తమిళనాడులో 73, కర్ణాటకలో 21, పాండిచ్చేరిలో 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒక్కొక్క కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నామని ప్రాజెక్టు అధికారులు వివరించారు. సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వెల్లడించారు.

## గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

**-మత్స్యకారుల ఆందోళనతో చర్చలకు పిలుపు**

**విశాఖపట్టణం,డిసెంబర్8(నినాదం):** గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు ఆందోళనకు దిగడంతో పోర్టు యాజమాన్యం దిగివచ్చింది. వారిని చర్చలకు పిలిచారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద తమకు ఒక్కొక్కరికి చెల్లించాల్సిన రూ.2 లక్షల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఇది ఉద్రిక్తతకు దారి తీసింది. గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇచ్చేందుకు ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేస్తున్నారని, పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయని అధికారులు సాకులు చెబుతున్నారని ఆరోపిస్తూ కార్మికులు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం కార్మికులంతా మూకుమ్మడిగా గేటు వద్దకు వచ్చారు. దీంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

## గోదావరిలో తప్పిన ప్రమాదం

**కోనసీమ,డిసెంబర్8(నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సఖినేటిపల్లి - పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య వశిష్ఠ గోదావరిలో ప్రయాణికులను చేరవేసే పంటు సాంకేతిక లోపంతో నది మధ్యలో నిలిచిపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వందమందికి పైగా ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. రెండు జిల్లాలకు చెందిన వేలమంది నిత్యం వీటిపైనే రాకపోకలు సాగిస్తుంటారు. ఉదయం నరసాపురం నుంచి సఖినేటిపల్లి వైపు ప్రయాణికులను ఎక్కించుకుని పంటు బయలుదేరింది. గోదావరి మధ్యకు రాగానే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఆగిపోయింది. బాగుచేయడానికి ప్రయత్నించినా ఫలించలేదు. అదే సమయంలో నదిలో ప్రవాహవేగం ఎక్కువగా ఉంది. దీంతో పంటు అంతర్వేది సాగర సంగమం వైపు వెళ్లిపోసాగింది. నిర్వాహకులు అప్రమత్తమై మరో పంటు సాయంతో ఒడ్డుకు చేర్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## మున్సిపల్ కార్యాలయానికి తాళం

**-గోరిసత్తిబాబుపై చర్యకు ఫిర్యాదు**

**భీమవరం,డిసెంబర్8(నినాదం):** పశ్చిమ గోదావరి నరసాపురం మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి కౌన్సిల్ సభ్యులను నిర్బంధించిన గోరి సత్తిబాబు పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైసీపీ కౌన్సిల్ సభ్యులు కోరారు. సోమవారం నరసాపురం డీఎస్పీ డా.జి.శ్రీవేద, భీమవరం పీజీఆర్ఎస్ లో జేసీ రాహుల్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ నెల 6వ తేదీన కౌన్సిల్ కు సంబంధం లేని గోరి సత్తిబాబు తాళం వేసి, పెట్రోల్ పోసి అంటించేస్తానని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**-క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

**హైదరాబాద్,డిసెంబర్8(నినాదం):** ఐఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.


# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

సంపాదకీయం

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ద రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

# అవినీతి అంతం యువత పంతం కావాలి !

**(09 డిసెంబర్ "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం" సందర్భంగా)**



నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్న వేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం, యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచ వ్యాప్త దాగాపు 2 బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వల భవిత దర్శనమిస్తుందని తెలుసు కోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి.

అవినీతి నిర్మూలన యజ్ఞంలో ప్రపంచ యువత ఏకం కావాలి:

ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏట 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీ-కరప్షన్ డే)" పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం-2025 ఇతివృత్తంగా "అవినీతి నిర్మూలనతో మానవ గౌరవానికి ప్రోత్సాహం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్రమార్కుల భరతం పట్టడం, లంచావతారులను అవినీతి నిరోధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చడం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా 'యునైటెడ్‌అగెనిస్ట్‌కరప్షన్' అనే నినాదాన్ని తీసుకున్నారు.

భారత్‌లో పెచ్చరిల్లుతున్న అవినీతి చీడపీడలు:

భారత్‌లో అవినీతి, లంచగొండితనం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయ్యింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవినీతి నిర్మూలన చట్టం-1988, భారతీయ న్యాయ సన్‌హిత-2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్-2014, సివిసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను 'ట్రాన్స్‌ఫరెన్సీ ఇంటర్నేషనల్' అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తున్నది. 2025లో విడుదలైన "గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్(ప్రపంచ అవినీతి సూచీ)" ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 96వ స్థానం దక్కింది.

ప్రపంచవ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగు పరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు "అవినీతికి నో" చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు ప్కపంచాభివృద్ధికి ప్రతిబంధకాలని తెలుసు కోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం, అక్రమార్జన పరుల భరతం పడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్ధం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవినీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి.

**ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# పెట్టుబడుల కొత్త పథం... అభివృద్ధి కొత్త అధ్యాయం:

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 తెలంగాణ రాష్ట్రానికే కాదు, భారత దేశానికీ ఒక కొత్త ఆర్థిక దిశను చూపించే విశిష్ట వేదికగా రూపుదిద్దుకుంటోంది. ఈ సమ్మిట్ కేవలం పెట్టుబడి దారుల సందర్శన లేదా వ్యాపార ప్రదర్శన మాత్రమే కాదు; ప్రపంచ ఆర్థిక పటంలో తెలంగాణను ఒక శక్తివంతమైన కేంద్రంగా నిలబెట్టే సంకల్పానికి ప్రతీక. వేరు రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటి నుండి తెలంగాణ చేపట్టిన పారదర్శక విధానాలు, వేగవంతమైన పారిశ్రామీకరణ, ఐటీ రంగంలో సాధించిన అద్భుత పురోగతి, మౌలిక వసతుల విస్తరణలో ఇప్పటికే తెలంగాణ ప్రత్యేక గుర్తింపు పొందినప్పటికీ, ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపునిస్తూ, భవిష్యత్ దశాబ్దాలను ప్రభావితం చేసే విధంగా ఈ సమ్మిట్ రాష్ట్ర ఆత్మ విశ్వాసాన్ని ప్రపంచానికి తెలియ జేస్తోంది.

హైదరాబాదు ఇప్పటికే భారత దేశంలోని అత్యంత చురుకైన ఆవిష్కరణ కేంద్రాలలో ఒకటిగా ఎదిగి, TS-iPASS విధానంతో పెట్టుబడి అనుమతుల్లో దేశంలోనే వేగవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఫార్మా సిటీ, జీనోమ్ వ్యాలీ, T-Hub, T-Works వంటి సంస్థలతో ప్రపంచ స్థాయి మౌలిక వసతులను సృష్టించింది. ఈ బలం పైనే నిలబడి సమ్మిట్‌లో తెలంగాణ తన సంపూర్ణ సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచంలోని ప్రఖ్యాత కంపెనీలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, వెంచర్ క్యాపిటల్ నిధులు, పరిశ్రమల నిపుణులు, సాంకేతిక దిగ్గజాలు అధిక సంఖ్యలో పాల్గొనడం ద్వారా సమ్మిట్ ఒక ఆర్థిక ప్రయోగశాలలా మారబోతోంది. ఈ వేదికపై జరుగబోయే చర్చలు, ఒప్పందాలు, పెట్టుబడి ప్రతిజ్ఞలు, భవిష్యత్ మౌలిక సదుపాయాల రూపకల్పన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాల దిశానిర్దేశం చేస్తాయి.

సెమీకండక్టర్ తయారీ, ఎలక్ట్రానిక్స్ మేన్యుఫ్యాక్చరింగ్, కృత్రిమ మేధస్సు, బయోటెక్నాలజీ, లైఫ్‌సైన్స్ రీసెర్చ్ వంటి కీలక రంగాలకు తెలంగాణ ప్రత్యేకంగా దృష్టి సారించడం రాష్ట్ర భవిష్యత్తు దిశను మరింత స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ దేశాలు ఇంధన సంక్షోభం, వాతావరణ మార్పులు, గ్రీన్ ఎనర్జీ వంటి సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో, తెలంగాణ రిన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రజన్, విద్యుత్ వాహనాలు, స్మార్ట్ ఫ్యాక్టరీలు వంటి రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా కొత్త తరపు పరిశ్రమల గమ్య స్థానంగా అవతరించ బోతోంది. పెట్టుబడి దారులకు అవసరమైన పారిశ్రామిక పార్కులు, రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్స్ హబ్‌లు, అనుమతుల సౌలభ్యం వంటి అంశాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో ప్రముఖ స్థానంలో ఉండడం ఈ సమ్మిట్‌కు మరింత బలం చేకూరుస్తోంది.

స్టార్టప్‌లకు తెలంగాణ ఇప్పటికే ఇచ్చిన ప్రోత్సాహం అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు పొందింది. ప్రపంచ స్థాయి యాక్సిలేటర్లతో భాగస్వామ్యాలు, ఇన్నోవేషన్ పోర్టల నిర్మాణం, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు——ఇవి అన్నీ ఈ సమ్మిట్ ద్వారా మరింత విస్తరించబోతున్నాయి. విదేశీ ఇన్నోవేషన్ సంస్థలు, వెంచర్ నిధులు సమ్మిట్‌లో పాల్గొనడం వల్ల తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి పరిశోధన అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు పెరగడం ఖాయం. హైదరాబాదు గ్లోబల్ స్టార్టప్ మైదానంగా మారడానికి ఈ సమ్మిట్ మరొక దృఢమైన మెట్టు అవుతుంది.

సమ్మిట్ రాష్ట్ర సామాజిక-ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. పరిశ్రమల విస్తరణతో ఉద్యోగావకాశాలు పెరగడం, గ్రామీణ ప్రాంతాలకు అనుబంధ పరిశ్రమల రూపంలో లాభాలు చేరడం, నిర్మాణ రంగ చైతన్యం, సేవా రంగాలు మరింత ప్రోత్సహం పొందడం—— ఇవన్నీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తాయి. పెట్టుబడి దారులతో జరగబోయే చర్చలు తెలంగాణ యొక్క అభివృద్ధి మోడల్‌ను మరింత బలోపేతం చేస్తాయి. పాలన వ్యవస్థలో పారదర్శకత, వేగవంతమైన నిర్ణయాలు, ప్రజల అవసరాలను అర్థం చేసుకుని రూపొందించిన విధానాలు తెలంగాణను వ్యాపారాలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా నిలబెట్టాయి. ఈ విశ్వాసాన్ని అంతర్జాతీయ వేదికపై మరింత బలపరిచే అవకాశం ఈ సమ్మిట్‌తో లభిస్తోంది.

మొత్తం మీద, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 రాష్ట్ర అభివృద్ధి కథలో ఒక కీలక మలుపు. ఇది తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా, ఆవిష్కరణల కేంద్రంగా, సాంకేతిక శక్తిగా, సుస్థిర అభివృద్ధికి మార్గదర్శక రాష్ట్రంగా ప్రపంచానికి పరిచయం చేసే అద్భుత అవకాశంగా నిలుస్తోంది. తెలంగాణ దిశ, దృష్టి, ధైర్యం——ఈ మూడు కలిసి ఇచ్చే సందేశం స్పష్టం: ప్రపంచ వేదికపై తెలంగాణ ఎదుగుదల ఇక అప్రతిహతం.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

## దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు
## విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు

**న్యూఢిల్లీ :**

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

# 'ఇండిగో' సంక్షోభం నేపథ్యం

## టిక్కెట్ ధరలపై కేంద్రం అజమాయిషీ
## అమలోకి తీసుకు వచ్చినట్లు ఎయిర్ ఇండియా ప్రకటన

న్యూఢిల్లీ, నినాదం:




'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధారించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడిరచింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఈ సంస్థకు చెందిన వందలాది విమానాలు రద్దు, ఆలస్యం అవుతున్నాయి. ఏడో రోజైన సోమవారం ఉదయం కూడా 400 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలపై ప్రభావం పడిరది. పలు ఎయిర్‌లైన్స్ టికెట్ రేట్లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం టికెట్ ధరలపై పరిమితి విధించింది. ఈ మేరకు ఈనెల 6వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ ఆదేశాలకు అనుగుణంగా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా (ంతిస ఎనిటతిజీ) చర్యలు చేపట్టింది. టికెట్ రేట్లపై కేంద్రం విధించిన పరిమితిని నేటి నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ పరిమితి ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ మార్పుల వేళ ఎవరైనా ఎయిర్ ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తామని స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం దృష్ట్యా డిసెంబర్ 6న విమాన టికెట్ల ధరలను పౌర విమానయాన శాఖ క్రమబద్ధీ కరించింది. ఈమేరకు ఆయా ఎయిర్‌లైన్స్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎయిర్ ఇండియా తాజాగా చర్యలు చేపట్టింది. ఇండిగో సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని విమానయాన సంస్థలు టికెట్ ఛార్జీలను పెంచుతుండటంపై కేంద్రం స్పందించింది. విమాన చార్జీలపై పరిమితులను విధించింది.

# 10రోజులకోసారి ఈ ఆకుకూర తింటే

## శరీరంలో జరిగేది అదుతీమే..! తప్పక ట్రై చేయండి..

**ఎన్నో రకాల ఆకుకూరల్లో ఎర్రతోట కూర కూడా ఒకటి. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు చెక్ పెడుతుంది. వారంలో రెండు సార్లు ఎర్ర తోటకూర తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వారంలో ఒక్కసారైనా ఎర్ర తోటకూర తింటే మీ శరీరంలో కలిగే మార్పులు మీరు ఊహించలేరు అంటున్నారు పోషకాహార నిపుణులు. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎర్రతోట కూరలో విటమిన్ ఎ,సి,ఇ,బి, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైరర్, ప్రోటీన్‌లు పుష్కలం. ఇది ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది.**




ఎర్ర తోటకూర జీర్ణసమస్యలను సులభతరం చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర?క్రియను, మలబద్ధకం,గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం చేయడానికి సహాయపడుతుంది. ఎర్రతోట కూర తినడం వలన పేగు ఆరోగ్యంతో పాటు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఎర్ర తోట కూర తింటే మంచిది. కంటి ఆరోగ్యానికి ఎర్ర తోటకూర చాలా మంచిది. కంటి చూపు, కంటి,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి ఎర్ర తోటకూర ఎంతగానో ఉపయోగపడుతుంది. రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచడంలో ఎర్ర తోట కూర సహాయపడుతుంది. గొంతు క్యాన్సర్‌ను రాకుండా అడ్డుకుంటుంది. సీజనల్ వైరల్ ఇనెక్షన్లతో ఎర్రతోట కూర పోరాడుతుంది. ఎర్ర తోటకూరలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. ఎర్ర తోటకూర ఫైబర్‌కి మూలం. వీటి ఆకులు నుంచి కాండం వరకూ అన్నీ పోషకాలతో వుంటాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఎర్ర తోటకూర తింటే ఎంతో మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యానికి, అధిక రక్తపోటు అదుపునకు ఎర్ర తోటకూర తింటే మంచిది. వృద్ధాప్య లక్షణాలను దూరం చేసి.. చర్మంపై ముడతలు, మొటిమలను పోగొట్టి ముఖాన్ని అందంగా కాంతివంతంగా ఉండేలా ఎర్ర తోటకూర చేస్తుంది.

# జాగ్రత్త మావ.. శీతాకాలంలో సైలెంట్ కిల్లర్ ముప్పు..

## కొలెస్ట్రాల్ పెరిగితే కనిపించే లక్షణాలు ఇవే..

శీతాకాలం రావడంతో శరీరానికి మరింత జాగ్రత్త అవసరం.. చలికాలంలో ప్రజల ఆరోగ్య దినచర్యలు తరచుగా మారుతూ ఉండటంతోపాటు.. వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. వీటిలో ఒకటి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం.. ఇది గుండె ఆరోగ్యానికి ఆందోళన కలిగిస్తుంది. చలి వాతావరణం ఆహారం, రోజువారీ దినచర్యలు, శారీరక విధుల్లో మార్పులను తెస్తుంది.. ఇది శరీర ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. తతాలీతంగా, అన్ని కాలాలతో పోలిస్తే.. శీతాకాలంలో కొలెస్ట్రాల్ పెరిగే ప్రమాదం మరింత పెరుగుతుంది.



**శీతాకాలంలో కొలెస్ట్రాల్ పెరిగితే.. కనిపించే లక్షణాలు ఇవే..**

శీతాకాలంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు శరీరం అనేక సంకేతాలను ఇస్తుంది. వీటిలో అలసట, ఛాతీలో భారంగా అనిపించడం, పెరిగిన దృఢత్వం లేదా నీరసం, శ్వాస ఆడకపోవడం వంటివి ఉన్నాయి. వ్యాయామం లేదా కొద్దిగా శ్రమ తర్వాత కూడా చాలా మంది త్వరగా అలసిపోతారు. కొన్ని సందరాల్లో, వారు కాళ్ళలో నొప్పి, మెడ లేదా భుజాలలో బిగుతుగా ఉండటం, తలలో భారాన్ని అనుభవించవచ్చు. ఈ సంకేతాలు శరీరంలో కొవ్వు %--% కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతున్నాయని సూచిస్తున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో దీనిని వెంటనే నియంత్రించాలి.

**శీతాకాలంలో అధిక కొలెస్ట్రాల్ ప్రమాదం ఎందుకు పెరుగుతుంది?**

రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ.. శీతాకాలంలో కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం అనేక కారణాల వల్ల పెరుగుతుందని వివరించారు. శరీరం చలిలో శక్తిని ఆదా చేయడానికి ప్రయత్నిస్తుంది.. ఇది జీవక్రియను నెమ్మదిస్తుంది.. కొవ్వు దహనాన్ని తగ్గిస్తుంది. ఇంకా, చల్లని వాతావరణం వల్ల ప్రజలు తక్కువ కదలడానికి, వ్యాయామం తగ్గించడానికి కారణమవుతుంది. దీని వలన శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది.

శీతాకాలంలో వేయించిన, తీపి, భారీ ఆహారాలు వంటి అధిక కేలరీల ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం జరుగుతుంది. ఇది అధిక కొలెస్ట్రాల్ స్థాయిలకు దోహదం చేస్తుంది. ఇంకా, చల్లని వాతావరణం హార్మోన్ల మార్పులకు కారణమవుతుంది. ఇది కాలేయంలో కొలెస్ట్రాల్ ఉత్పత్తిని వేగవంతం చేస్తుంది. సూర్యరశ్మి లేకపోవడం విటమిన్ డిని తగ్గిస్తుంది.. ఇది కొలెస్ట్రాల్ సమతుల్యతను ప్రభావితం చేస్తుంది.

**కొలెస్ట్రాల్‌ను నియంత్రించడానికి మీ ఆహారంలో మార్పులు చేసుకోండి..**

శీతాకాలంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచడానికి తేలికైన, పోషకమైన - ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం చాలా అవసరమని డాక్టర్ అజిత్ జైన్ వివరించారు. ఓట్స్, గంజి - మల్టీగ్రెయిన్ తృణధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోండి. ఎందుకంటే ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. బాదం - వాల్‌నట్స్ వంటి గింజలు ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి.. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

అవిసె గింజలు, చియా - గుమ్మడికాయ గింజలు ఒమేగా-3 లను పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు శరీరానికి యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి.. ఇంకా కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇక నూనె విషయంలో .. ఆలివ్ లేదా ఆవ నూనె మంచి ఎంపిక..

**కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేసేందుకు ఇవి కూడా అవసరం..**

ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి.జీవక్రియ చురుగ్గా ఉండటానికి తగినంత నీరు త్రాగాలి.తక్కువగా వేయించిన, తీపి ఆహారాలు తినండి.ఒత్తిడి నిర్వహణపై శ్రద్ధ వహించండి.



# సోంపు రహస్యం తెలిస్తే అవాక్కే..



మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాల్లో ముఖ్యమైంది భోజనం లేదా మాంసాహారం తిన్న తర్వాత యాలకులు, సోంపు తీసుకోవడం. ఈ అలవాటు కేవలం నోటి దుర్వాసనను తొలగించడమే కాదు, దీని వెనుక బలమైన ఆయుర్వేద, శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. జీర్ణవ్యవస్థకు ఈ రెండు పదార్థాలు ఎలా ఉపయోగపడతాయో వాటిని భోజనం తర్వాత ఎందుకు తీసుకోవడం మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణక్రియకు సోంపు - కడుపు బరువు తగ్గుతుంది**

భోజనం తర్వాత వెంటనే సోంపు, యాలకులు తినడానికి ప్రధాన కారణం జీర?క్రియను మెరుగుపరచడం. సోంపులో జీర? ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రేరేపించే ప్రత్యేక సమ్మేళనాలు ఉంటాయి. ఇది ఆహారాన్ని వేగంగా, సులభంగా విఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల కడుపులో భోజనం భారంగా అనిపించకుండా ఉంటుంది. యాలకులకు గ్యాస్ట్రోఎంటెరిటిస్ లక్షణాలు ఉన్నాయి. ముఖ్యంగా జిడ్డుగల, కారంగా ఉండే ఆహారాలు తిన్నప్పుడు ఏర్పడే అదనపు వాయువును బయటకు పంపడంలో ఇవి సహాయపడతాయి.

**యాసిడ్ రిఫ్లక్స్ -గుండెల్లో మంటకు ఉపశమనం**

తిన్న తర్వాత వచ్చే అసౌకర్యాన్ని తగ్గించడంలో ఈ రెండు పదార్థాలు అద్భుతంగా పనిచేస్తాయి. సోంపు తినడం వల్ల కడుపు పొర ప్రశాంతంగా మారుతుంది. దీనిలోని కూలింగ్ ఎఫెక్ట్ కడుపులోని అదనపు ఆమ్లాన్ని శాంతపరుస్తుంది. ఇది గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**చక్కెర కోరికలు అదుపులో**


చాలామంది తిన్న వెంటనే స్వీట్లు లేదా చాక్లెట్లు తినాలని కోరుకుంటారు. ఈ కోరికలను యాలకులు అదుపులో ఉంచుతాయి. యాలకులకు సహజమైన తీపి, బలమైన వాసన ఉంటుంది. ఈ తేలికపాటి తీపి మెదడుకు సంతృప్తినిచ్చి..ఇది స్వీట్లు లేదా చాక్లెట్ కోసం కోరికలను నివారిస్తుంది. తద్వారా మీ చక్కెర తీసుకోవడం అదుపులో ఉంటుంది.

**నోటి పరిశుభ్రతకు మేలు**

ఈ రెండింటిని తినడం వల్ల నోటి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. యాలకులు, సోంపు రెండూ సహజమైన సుగంధ నూనెలను కలిగి ఉంటాయి. ఇవి శ్వాసలో వెంటనే కరిగిపోయి దుర్వాసనను సమర్థవంతంగా తొలగిస్తాయి. వీటిని నమలడం వల్ల లాలాజల ఉత్పత్తి పెరుగుతుంది. లాలాజలం అనేది ఆహార కణాలు, బ్యాక్టీరియాను బయటకు పంపుతుంది. అలాగే ఇది నోటి %జూ౦% స్థాయిని సమతుల్యం చేసే సహజ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. భోజనం తర్వాత ఈ రెండు పదార్థాలను తీసుకోవడం అనేది జీర?క్రియను మెరుగుపరచడానికి, నోటిని శుభ్రంగా ఉంచుకోవడానికి, అనవసరమైన చక్కెర కోరికలను తగ్గించుకోవడానికి సులభమైన, ప్రభావవంతమైన మార్గం.

# చలి పులికి భయపడకండి..!

## ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే బెల్లం మసాలా ఛాయ్ ఉండగా..



శీతాకాలం చలి చంపేస్తోంది. ఇదే వాతావరణం ఇంకా మరో రెండు మూడు నెలలు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ క్రమంలోనే చలికాలంలో ఆరోగ్యాన్ని కాపాడు కోవటం అతి ముఖ్యం.

**ఎందుకంటే..** ఈ సీజన్‌లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. సులువుగా వ్యాధుల బారినపడే అవకాశం ఉంటుంది. తరచూ జలబు, దగ్గు వంటి సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. అయితే, చలికాలంలో బెల్లం మసాలా చాయ్ తాగడం వలన శరీరానికి వేడి, శక్తి ని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. బెల్లం రక్తాన్ని శుద్ధి చేసి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అల్లం, ఏలకులు కలిసిన ఈ చాయ్ జీ క్రియ మెరుగు పర్చడం తో పాటు జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అయితే, ఈ చాయ్ ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..

బెల్లం మసాలా చాయ్ కోసం ఒక గిన్నెలో కావలిసినంత నీటిని తీసుకోని మరిగించాలి. మరుగుతున్న నీటిలో అల్లం ముక్కలు, ఏలకులు వేసి వాసన వచ్చే వరకు మరిగించాలి. ఒక టీ గ్లాస్ అంత నీటికి ఒక టీ స్పూన్ చొప్పున టీ పొడి వేసి 5 నిమిషాలు మంచి రంగు వచ్చే వరకు కాచుకోవాలి. మనకు చాయ్ స్ట్రాంగ్ లేదా లైట్ గా కావలసిన దానిని బట్టి పాలు వేసి మెల్లగా కలుపుతూ 3 నిముషాలు మరిగించండి. తీపి రుచిని బట్టి బెల్లం ముక్కలు వేసి అవి కరిగే వరకు కలుపుతూ ఉండాలి. ఇప్పుడు టీ ని వడకట్టి కప్పులో పోసి సర్వ్ చేసుకోండి.

# తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే వ్యాపారం.. 70 శాతం వరకు లాభం..!




ఇంటి నుండి వ్యాపారం ప్రారంభించాలని ఆలోచిస్తున్నారా? శీతాకాలంలో ఏ రకమైన వ్యాపారాలు ఎక్కువ లాభదాయకంగా ఉంటాయి? ఈ కాలంలో మీరు తక్కువ పెట్టుబడితో బహుళ చిన్న వ్యాపారాలను ప్రారంభించవచ్చు.

ఈ వ్యాపారాలన్నీ మీకు భారీ లాభాల అవకాశాన్ని కల్పిస్తాయి. దీనికి కొంచెం ప్రణాళిక వేయడం, మీ వ్యాపారానికి సరైన ఉత్పత్తులను ఎంచుకోవడం అవసరం.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం సంపాదించడానికి మీరు ఏమి అమ్ముతారు? మహిళల ఫ్యాషన్ వ్యాపారానికి గొప్ప రంగం. మీరు హెయిర్‌పిన్‌లు, క్లిప్‌లు లేదా క్లచర్‌లను హోల్‌సేల్ ధరలకు కొనుగోలు చేసి ఆన్‌లైన్‌లో లేదా సోషల్ మీడియాలో అమ్మవచ్చు. ఈ వ్యాపారంలో లాభాల మార్జిన్ చాలా ఎక్కువ.



ఇది

అదనంగా శీతాకాలంలో స్వెటర్లకు డిమాండ్ పెరుగుతుంది. మీరు మీ స్వంతంగా స్వెటర్లను తయారు చేసుకోగలిగితే వాటి ధర భిన్నంగా ఉంటుంది. మీరు చేయలేకపోతే మీరు హోల్‌సేల్ మార్కెట్ల నుండి స్వెటర్లను కొనుగోలు చేసి ఆన్‌లైన్‌లో విక్రయించి మంచి లాభం పొందవచ్చు. "ప్రతి స్వెటర్ 50 నుండి 70 శాతం లాభం పొందవచ్చు" అని ఒక వ్యాపారి చెప్పారు.

ఇది కూడా :

మీరు వంటను ఇష్టపడితే, శీతాకాలంలో వేడి సూప్, వేడి చాక్లెట్‌లను వర్తకం చేయవచ్చు. మీరు అలాంటి ఆహారాన్ని ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. చుట్టుపక్కల ప్రాంతాలకు డెలివరీ చేయవచ్చు. మీరు దీన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే, కస్టమర్లను పొందడం పెద్ద కష్టం కాదని మీకే అనిపిస్తుంది.

శీతాకాలంలో దుప్పట్లకు డిమాండ్ కూడా పెరుగుతుంది. ఈ వ్యాపారంలోకి రావాలనుకునే వారు హోల్‌సేల్ మార్కెట్ల నుండి తక్కువ ధరలకు దుప్పట్లను కొనుగోలు చేసి స్థానిక మార్కెట్లలో లేదా ఆన్‌లైన్‌లో అమ్మవచ్చు. ఈ వ్యాపారం 20 శాతం నుండి 45 శాతం లాభాన్ని ఆర్జించగలదు. ఈ వ్యాపారాలు శీతాకాలంలో మీకు గొప్ప ఆదాయ అవకాశాలను అందించగలవు.

# పాత 50 పైసల కాయిన్ ఇప్పటికీ చెల్లుతుందా..?

## ఆర్బీఐ నుంచి సంచలన ప్రకటన.. ఏమందంటే..?

కరెన్సీపై సోషల్ మీడియాలో అనేక పుకార్లు షికార్ చేస్తూ ఉంటాయి. అది చెల్లదు.. ఇది చెల్లదు అంటూ ఫేక్ ప్రచారాలు జరుగుతూ ఉంటాయి. ఈ ప్రచారాలను నమ్మి కొంతమంది వ్యాపారులు కరెన్సీని స్వీకరించరు.

గతంలో కరెన్సీపై ఇలాంటి అపోహలు చాలానే రాగా.. వీటి గురించి ఆర్బీఐ ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తోంది. అందులో భాగంగా తాజాగా మరో ప్రచారంపై కూడా ఆర్‌బీఐ స్పందించింది. నాణేలపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఒక వీడియో కూడా విడుదల చేసింది. ఇంతకు ఆర్బీఐ ఇచ్చిన క్లారిటీ ఏంటనేది ఇప్పుడు చూద్దాం.

తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలందరికీ నాణేలపై అపోహలు తొలగిస్తూ ఆర్బీఐ ఒక మెస్సేజ్ పంపింది. వేర్వేరు డిజైన్లు గల




నాణేలు చెల్లుతాయని, ఒకే విలువ కలిగిన వేర్వేరు డిజైన్లు గల నాణేలు ఒకే సమయంలో చెలామణిలోనే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇక 50 పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవి, అవన్నీ సుదీరకాలం చెలామణిలో ఉంటాయని తెలిపింది. నాణేల గురించి తప్పుదారి పట్టించే సమాచారాన్ని లేదా పుకార్లను నమ్మవద్దందంది. ఎటువంటి సందేహం లేకుండా వాటిని స్వీకరించాలని, ఈ విషయాలు అన్నీ తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బీఐ తన ప్రకటనలో తెలిపింది. వ్యాపారులు కూడా వీటిని స్వీకరించాలని సూచించింది.

# కొత్త ఏడాదిలో బంగారం ధర ఎలా ఉంటుంది?

## షాకింగ్ విషయం చెప్పిన వరల్డ్ గోల్డ్ కౌన్సిల్!



ప్రారంభం నుండి, బంగారం ధరలు క్రమంగా పెరిగాయి. వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. 2025 లో అత్యధిక దిగుబడినిచ్చే ఆస్తులలో బంగారం ఒకటి.

పెరుగుతున్న బంగారం, వెండి ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు. తతాలితంగా, 2026 కొత్త సంవత్సరంలో బంగారం ధరలు ఎలా ఉంటాయో అని అందరూ ఆలోచిస్తున్నారు. ప్రపంచ బంగారు మండలి ఇప్పుడు బంగారం రేటుకు సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది బంగారం ధరలను పెంచడానికి మూడు కీలక అంశాలు దోహదపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికాలో వడ్డీ రేటు కోతలు, అలాగే పెట్టుబడిదారులు సురక్షిత స్వర్గధామాల కోసం వెతుకులాట. ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే బంగారం దాని ప్రస్తుత స్థాయి కంటే 15% నుండి 30% వరకు ఖరీదైనదిగా మారవచ్చు.

# ఇండియా గ్లోబలైజేషన్.... వాణిజ్య సరళి

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా..

ప్రపంచ దేశాల మధ్య వస్తువులు, సేవలు, మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం, శ్రమ, మానవ మూలధనం మొదలైనవి ఎలాంటి అడ్డంకులు అవరోధాలు లేకుండా స్వేఛగా ప్రవహించేలా చేసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను సంఘటితం చేసే ప్రిక్రియనే ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) అంటారు. దీపక్ నెయ్యర్ ఆర్థిక వేత్త ప్రకారం ఆర్థిక కార్యకలాపాలను జాతుల రాజ కీయ సరిహద్దులు దాటి విస్తరించడాన్నే ప్రపంచీకరణ అంటారు.

**భారతదేశం ప్రపంచీకరణ:**

భారతదేశం చారిత్రకంగా ఎన్నడూ అంతర్జాతీయంగా ఒంటరి తనం పాటించలేదు. సుమారు 2000 సంవత్సరాల పూర్వ భారతీయ వర్తకులు సముద్ర తీరం దాటి సుమత్రా, జావా, దేశాలతో వర్తక సంబంధాలు పెట్టుకున్నట్లు రుజువు చేసే చారిత్రక ఆధారాలు ఉన్నాయి. వాణిజ్యం కోసం భారతదేశంలో అడుగుపెట్టిన బ్రిటిష్ వారు చివరికి ఈ దేశాన్ని తమ కాలనీగా చేసుకున్నారు. బ్రిటిష్ వారు మన దేశంలో లభించిన ముడుసరకులను ఖనిజం వనరులను దోపిడీ చేసి వారి దేశంలో అప్పుడే ఆవిరవేస్తున్న పారిశ్రామిక విప్లవాన్ని సఫలీకృతం చేసి పారిశ్రామికంగా దేశాన్ని ఎదగ గలిగారు .దోపిడీకి వలస విధానానికి గురైన భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత తన పరిశ్రమలకు రక్షణ కల్పించి పారిశ్రామిక అభివృద్ధిని సాధించడానికి విదేశీ వర్తకంపై విదేశీ మూలధన ప్రవాహంపై కొన్ని ఆంక్షలు విధించింది. అయినప్పటికీ ప్రపంచ దేశాలతో సంబంధాలను కొనసాగించింది. అంతర్దృష్టి విధానం అనే ఈ విధానం 1985 వరకు కొనసాగింది .అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం సాంకేతికత పరిజ్ఞానం బదిలీ విదేశీ మూలదానంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించింది. 1991 సంవత్సరం తర్వాత మన విదేశీ చెల్లింపులు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నాయి. ద్వితీయ చమురుగాతం ఈ సమస్యను తీవ్రతరం చేసింది. దిగుమతి పట్టి విపరీతంగా పెరిగింది. కానీ మన ఎగు మతులు దిగుమతులు కంటే వెనుకబడ్డాయి. వర్తకలోటు శృతిమించి పెరిగింది. మన నికర అదృశ్య ఎగుమతులు ఏడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 24% వర్తకులు మాత్రమే. 1991 మరియు92 సంవత్సరంలో రూ. 16934 కోట్లుగా ఉండిన వర్తకలోటు అదృశ్య ఎగుమతులు రుణాత్మకం అయినందువల్ల వర్తమాన లోటు రూ. 17369 కోట్లకు చేరింది. అప్పటికే వాణిజ్య రుణాలు స్వల్పకాలిక రుణాలపై ఎక్కువగా ఆధారపడిన భారతదేశం ఈ



పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారుల నమ్మకాన్ని కోల్పోయింది. కొన్ని అంతర్జాతీయ పరపతి రేటింగ్ సంస్థలు భారత పరపతి సామర్థ్యాన్ని నిరాశపూరితంగా చిత్రీకరించాయి. ఈ కారణంగానే ప్రవాస భారతీయులు డిపాజిట్లను సగటున 3000 వెయ్యిల మిలియన్ డాలర్ల మేరకుఉపసంహరిం చుకున్నాయి. ఈ పరిస్థితుల్లోనే అంతర్జాతీయ ద్రవ్యనిధి ,(ఐఎంఎఫ్) ప్రపంచ బ్యాంకు సహాయాన్ని పొందడం భారతదేశానికి తప్పనిసరి అయింది.

**ప్రపంచీకరణ దిశగా చర్యలు:**

ఆర్థిక సంస్కరణల పాఠంలో విదేశీ రంగానికి సంబంధించి చేపట్టిన సంస్కరణలను గురించి క్లుప్తంగా పరిశీలించాం. ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టడం జరుగుతుంది. అవి ఒకటి రూపాయి బహిర్గత విలువ సవరణ రూపాయ పరివర్తనం రెండు దిగుమతుల సరళీకరణ 3 వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

**ప్రపంచ వాణిజ్య విధానం:**

ప్రపంచ వాణిజ్య విధానం భారతదేశం అనేక లాభాలను పొందే అవకాశం ఉన్నప్పటికీ కొన్ని విమర్శలు కూడా ఉన్నాయి. వస్తు ధరలు పోయేటట్టు అంగీకరించి చట్టబద్రత కల్పించడం వల్ల భారతదేశంలో ఔషధాల ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. సుమారు 30% ప్రజల పేదరికానికి దిగువ జీవించడం వల్ల ఎక్కువ ధరలు పెట్టి జీవ రక్షక ఔషధాలను కొనుగోలు చేసే సామర్థ్యం లేదు. అలాగే ఎరువులు విత్తనాలపై సబ్సిడీలను తొలగిస్తే మన చిన్న సన్నకారు రైతన్న నష్టపోయే ప్రమాదం ఉంది. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఐరోపా కూటమి దేశాల ఆధిపత్యంతో నడుస్తున్న ప్రపంచ వాణిజ్య సంస్థ అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలను అవసరాలను కాలరాస్తుంది. వ్యవసాయంపై అభివృద్ధి చెందిన దేశాలు ఇస్తున్న సబ్సిడీలను ఇంకా తొలగించలేదు. అవేకాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అనేక సంకీర్తన వాంతరాలు సృష్టిస్తున్నాయి. ఉదాహరణకు శ్రామిక ప్రమాణం పర్యావరణ ప్రమాణం పరిశుభ్ర ప్రమాణం పాటించి వస్తువులను ఎగుమతి చేసే నేపథ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి దిగుమతులను అంగీకరించడం జరుగుతుందని అభివృద్ధి చెందిన దేశాలు షరతులు విధిస్తున్నాయి. జాతీయ పరిధిలో ఉన్న కొన్ని అంశాలపై ప్రపంచ వాణిజ్య సంస్థ చట్టాలను చేసే అధికారాన్ని పొందగలిగింది. సింగపూర్ వ్యవహారాలుగా పేర్కొనబడే పెట్టుబడులు పోటీ విధానం ప్రభుత్వ కొనుగోలు వ్యాపార సముదాలపై అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. 2009 డిసెంబర్లో జనవరిలో జరిగిన మంత్రుల స్థాయి సమావేశం అప్పటి ప్రపంచ ఆర్థిక పర్యావరణాన్ని గురించి చర్చించింది. అలాగే 2011 వ సంవత్సరంలో జరిగిన తదుపరి ఎనిమిదవ సమావేశంలో బహుపక్షిక వ్యాపార పద్ధతి ప్రాముఖ్యతను వ్యాపారం అభివృద్ధి అనే అంశాన్ని దోహ అభివృద్ధి అంశాన్ని కూడా చర్చించింది .2000 వ సంవత్సరంలో ఇండోనేషియాలో జరిగిన మంత్రుల స్థాయి తొమ్మిదవ సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ప్రజలకు ఆహార భద్రతలను కల్పించడానికి వివిధ ఆప్షనులను ఇవ్వడం జరిగింది. అభివృద్ధికి సహకరించడానికి ముఖ్యంగా అల్ప అభివృద్ధి చెందిన దేశాల వ్యాపారాన్ని పెంపొందించడానికి "బాలి ప్యాకేజీ" ఆమోదించడం జరిగింది. రష్యా ఫెడరేషన్ దేశాలతో పాటు మొత్తం ఐదు దేశాలు గడిచిన మూడు సమావేశాలలో ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్యత్వం పొందడం ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్యత్వం కల్పించే ప్రయోజనాలకు నిదర్శనమని కొంతమంది పరిశోధకులు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

**తెలంగాణలో గ్లోబలైజేషన్:**

వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. మారుతున్న కాలాల కనుగుణంగా ప్రపంచీకరణలో తెలంగాణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల తోనే కాకుండా ప్రపంచం తో పోటీపడుతుంది. తెలంగాణ ప్రభుత్వం వాణిజ్య రంగానికి పెద్దపీట వేస్తూ ప్రపంచ దేశాల పెట్టుబడులను ఆకర్షించడానికి తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తూ ప్రపంచ దేశాలను ఆకర్షిస్తుండటంలో సందేహం లేదు.

**పందిరి. శ్రీనివాసులు.**
ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజె (జర్నలిజం), పీజీడీ సీజె(జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ.



# డివిజన్ సమస్యలను పరిష్కరించాలి



**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

**అల్వాల్, డిసెంబర్8 (నినాదం) :** డివిజన్ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివా సరెడ్డి ప్రజావాణిలో పలు సమస్యలపై డిసి కి వినతి పత్రం అందజేశారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రజావాణిలో పలు సమస్యలపైఫిర్యాదు చేశారు. ముఖ్యంగా తన పరిధిలోని ధోబి ఘాట్ లో బోర్ వెల్ చెడిపోయి వారికి ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయని పై అధికారులకు కూడా సమస్యపై తెలిపినను ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని వెంటనే స్పందించి తగు ఏర్పాటు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. లయోలా కాలేజీకి వెళ్లే దారిలో సాయిబాబా నగర్ కమాన్ వద్ద ఎన్నో రోజులుగా మెయిన్ రోడ్డుపై డ్రైనేజ్ మురికి నీరు రోడ్డుపై పొంగిపొర్లుతుందని డ్రైనేజీ నీటిలోనే బాటసారులు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణ, సాజిద్, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అధికారులకు సూచించిన పుప్పాల భాస్కర్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ శివాలయం నగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సందర్శించారు. సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల (టాయిలెట్) బ్లాక్‌ను పరిశీలించి, పనుల నాణ్యతపై సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో వాలంటీర్ లేకపోవడం, అంగన్వాడీ సెంటర్‌లో మహిళా హెల్పర్ లేకపోవడం తదితర సమస్యలను విద్యార్థులు, స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను (విషయాలను) ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.పిల్లల భవిష్యత్తు దృష్ట్యా చేపట్టిన నిర్మాణాల్లో నాణ్యతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, స్థానిక నాయకులు డేవిడ్, చంద్రశేఖర్, రవికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హైదరాబాద్ రన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఇగ్నైట్ విద్యా సంస్థలు, అవంతిక కన్స్ట్రక్షన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జగన్ ఫిట్నెస్ స్టూడియో వారి సౌజన్యంతో హైదరాబాద్ గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణం నందు జనవరి 4, 2026 – ఆదివారం ఉదయం 5 గంటలకు నిర్వహించే స్వచ్ఛ హైదరాబాద్ రన్ కు సంబంధించిన పోస్టర్ ను సోమవారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణం నందు 2026,జనవరి 4, ఆదివారం ఉదయం 5 గంటలకు 3కె, 5కె ఫన్ రన్, 2కె, 5కె,10కె టైమ్డ్ రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత వంటి అంశాలపై ఈ రన్ నిర్వహించటం చాలా సంతోషకరమైన విషయమని, ప్రజలందరూ ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించి వీటిలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్, అవంతిక కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాస రెడ్డి, జగన్ ఫిట్నెస్ స్టూడియో నిర్వాహకులు జగన్మోహన్ రెడ్డి, నాయకులు సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ మార్షల్ శివ కుమార్

**శివ కుమార్ ను అభినందించిన సైబరాబాద్ ఉన్నతాధికారులు**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్?లోని సూరారం చౌరస్తాలో డిసెంబర్ 5వ తేదీన ఓ వ్యక్తి ఉన్నపాటున కుప్పకూలిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్ శివ కుమార్ ఆయన్ను గమనించాడు. అతను గుండెపోటుకు గురైనట్లు గుర్తించి వెంటనే సీపీఆర్? చేశాడు. ఛాతిపై గట్టిగా అదిమి ప్రాణాలు కాపాడాడు. సకాలంలో స్పందించి హృదయ శ్వాసను మెరుగుపరిచి ప్రాథమిక చికిత్స ద్వారా ప్రాణాన్ని రక్షించి మానవత్వం చాటుకున్నారు ట్రాఫిక్ మార్షల్ శివ కుమార్. ఈ విషయం తెలుసుకున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ సీపీ, ట్రాఫిక్ డా. గజరావు భూపాల్ లు సోమవారం జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ ను అభినందించారు. వివరాల్లోకి వెళితే.. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం చౌరస్తాలో రహీం అనే వ్యక్తి శుక్రవారం (డిసెంబర్ 5న) ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ వెంటనే స్పందించి అతడికి సీపీఆర్ చేశాడు. కొద్దిసేపటికి అతడు స్పృహలోకి రావడంతో, శివకుమార్ అతడిని పక్కనే ఉన్న దవాఖానకు తరలించాడు. శివకుమార్ సకాలంలో స్పందించి సిపిఆర్ చేయడం, డాక్టర్లు ట్రీట్ మెంట్ ఇవ్వడంతో రహీం కోలుకున్నాడు.

# ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ లో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సౌజన్యంతో టిపిసిసి మైనార్టీ జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో హాజరైన ప్రజలకు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించడంతోపాటు జ్వరాలు జాయింట్ పెయింట్స్ దగ్గు సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరములో అవసరమైన రోగులకు మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సంపత్ ఎండి ఇబ్రహీం అహ్మద్, మున్నాభాయ్, అంజాద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్8 (నినాదం) :** అతి పురాతనమైన శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్ శ్రీవారు బ్రహ్మోత్సవాలు మంగళవారం డిసెంబర్9 నుండి 13 డిసెంబర్ వరకు శనివారం వరకు అంగరంగ వైభవంగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచారి, పరంకుశ మాధవచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు

# ఉద్యమాలకు ఆత్మార్పణలు ఊపిరి కాదు

**బిసి ఉద్యమానికి ఆత్మహత్యకు చేసుకున్న ఈశ్వర్ చారి కుటుంబాన్ని పరామర్శించిన ఈటెల రాజేందర్**

**ఈశ్వర్ చారి కుటుంబానికి పభుత్వ సహాయం అందేలా కృషి**

**ఆర్థిక సహాయం అందజేసిన ఈటెల రాజేందర్**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం) :** బీసీ ఉద్యమం విజయవంతం పోవడానికి తన ఆత్మార్పణతో ముందడుగు వేసిన తొలి బీసీ ఉద్యమ అమరుడు సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల ఊపిరికి ఆత్మార్పణలు అవసరంలేదని సహనంతో ఉద్యమాన్ని నడిపించాలని సూచించారు. ఈశ్వర్ చారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమేడ్చల్ అర్బన్ జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి,కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె.కె. శేఖర్ యాదవ్ ఆ కుటుంబానికి 25,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, చారీలు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడమే సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్య ఉద్దేశం

**జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్**

**కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వీర భాస్కరరావు**



**జవహర్‌నగర్, డిసెంబర్8 (నినాదం):** పేదలను ఆదుకోవడమే సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్య ఉద్దేశమని జిహెచ్ఎంసి జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు వీరభాస్కరరావు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి జవహర్ నగర్ వాసి పుట్ట కవిత ఇటీవలే అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 41,000 చెక్కు మంజూరు అయింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని గరీబోళ్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందడం ముదా భావమన్నారు. ఆ పన్నులను ఎల్లవేళలా తెలంగాణ ప్రభుత్వము ఆదుకోవడం రేవంత్ రెడ్డి ఘనత అన్నారు. అనంతరం పుట్ట కవిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షుడు వీర భాస్కర్ రావు, సత్యనారాయణ, కాలనీవాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ కూనమలక్ష్మి నగర్ కాలనీలో 6 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటి నుండి డివిజన్ ను అన్ని రంగాలలో ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్, వెంకటేష్, మహంకాళి, దుర్గయ్య, శ్రీనివాస్, శివ, కె వి రాజు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చేనుకు సేవ.. రైతుకు రొక్కం భారతదేశ వ్యవసాయ రంగం

**కష్టాలు ఎన్ని వచ్చినా అధైర్య పడొద్దు ఆత్మహత్యలు చేసుకోవద్దు**

**టీఆర్పీఎస్ అధ్యక్షురాలు భవాని**



**జవహర్ నగర్, డిసెంబర్ 8 (నినాదం ):** ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యంగా ఉండి ఎదుర్కోవాలి కానీ ఆత్మహత్య చేసుకోవద్దని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని అన్నారు. చేనుకు సేవ... రైతుకు రొక్కం భారతదేశ వ్యవసాయమేనని ఆమె తెలిపారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆరవ విడత రైతు అన్నదానం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సుమారు 100 మంది మహిళలు వికలాంగులు వృద్ధులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ అకాల తుఫానుల వలన, సరైన మద్దతు ధర రాకపోవడం , నకిలీ విత్తనాల వలన రైతులు నష్టాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో దళారులను ఆశ్రయిస్తూ అధిక వడ్డీలకు రుణాలు తెచ్చుకుంటూ అవి తీర్చలేక మనోవేదన గురై ఆత్మహత్యల పాల్పడుతున్నారని అన్నారు. కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబం బజార్న పడుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే కలిసి పోరాడుదామని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో సుమారు 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా, రైతుకు ఎరువులు సకాలంలో అందేలా, పండించిన పంటకు మద్దతు ధర వచ్చే విధంగా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, కోశాధికారి చిక్కుడు నరసింహ, సహాయ కార్యదర్శి ఎండి రహమాన్ తదితరులు పాల్గొన్నారు

## కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్, భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా 30 మంది లబ్ధిదారులకు, రూ. 30,03,480 మంజూరైన ఆర్థిక సహాయాన్ని సోమవారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల ఆడబిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, కాజా, ఖాసీం, లియకత్, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 8 (నినాదం) :** మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిచిన మొదటి రోజు నుండే అన్ని వర్గాలకు చెందిన ప్రజల అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి ప్రతి రోజు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూనే, మల్కాజిగిరి నియోజకవర్గానికి అవసరమైన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేయడం కోసం ప్రతి క్షణం కష్టపడుతూ అన్ని కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి ఒక్కొక్కటి సాధిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. అంతే కాకుండా అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులను రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించిప్రభుత్వానికి తెలియజేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు, వడ్డెర కులస్తుల సమస్యలు, రేషన్ డీలర్ల సమస్యలు, గిగ్ వర్కర్స్ సమస్యలతో పాటు నియోజకవర్గంలో కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని, వక్ఫ్ బోర్డు రిజిస్ట్రేషన్లు ఆపేయాలని ప్రకటించిన జాబితాలో నుండి పేదలు నివసిస్తున్న కాలనీలు, బస్తీల సర్వే నంబర్లను తొలగించాలని, మరియు హైడ్రాను మల్కాజిగిరిలో రానివ్వకుండా గట్టి పోరాటం చేసి ప్రభుత్వం వెనుదిరిగేలా చేశారు. ఇలాంటి పోరాటపటిమ కలిగిన నాయకుడు మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.

# ఎమ్మెల్యే అనుచరుల అక్రమ నిర్మాణాలకు ఉప కమిషనర్ వత్తాసు

**ఆకుల సతీష్, జై శంకర్ గౌడ్ టీమ్ నిరసన**








**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ గండి మైసమ్మ రోడ్డుపై ఎమ్మెల్యే అనుచరులు "వి" లిక్కర్ మార్ట్ కోసం రోడ్ బఫర్ జోన్‌ను ఆక్రమించి సుమారు 12 అక్రమ షెడ్లు నిర్మించినప్పటికీ, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా, గేటు కు వినతిపత్రం కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్సిజన్ హోమ్స్ అపార్ట్‌మెంట్ వద్ద 60 ఫీట్ల రోడ్డు ం 30 ఫీట్ల ఫుట్‌పాత్,కైసర్ నగర్ వైపు 60 ఫీట్ల బఫర్ జోన్,అపార్ట్‌మెంట్ సెట్‌బ్యాక్ (10 మీటర్లు)ఈ మొత్తం స్థలాన్ని అనుమతులు లేకుండా ఆక్రమించి ఎమ్మెల్యే అనుచరులు భారీ షెడ్లు నిర్మించారని తెలిపారు. వీటిలో ఒకదాంట్లో "వి" లిక్కర్ మార్ట్ ను అక్రమంగా ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారులు కనుగొనకపోయినా చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు.

**అక్రమ నిర్మాణాలతో ప్రమాదాల అవకాశం:**

లిక్కర్ షాపుకు పార్కింగ్ లేకపోవడంతో వాహనాలు రోడ్డుపైనే నిలిపి భారీ ట్రాఫిక్, ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని పేర్కొన్నారు. షాకింగ్ అవినీతి ం అక్రమ షెడ్లకు హౌస్ నెంబర్ కేటాయింపు! అనుమతులు లేని అక్రమ షెడ్లకు కూడా ఇంటి నెంబర్ 02-072/350/1/బీ కేటాయించడం అధికారుల అవినీతికి నిదర్శనమని పేర్కొన్నారు. మున్సిపల్ అవినీతి ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా చెప్పే సంఘటనగా నాయకులు పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా– బిఆర్ఎస్ అనుచరుల మాటే శాసనం!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొత్తం అవినీతి అధికారుల నియంత్రణలో ఉందని, ఇంకా వారు బి ఆర్ ఎస్ నాయకుల కోసమే పనిచేస్తున్నారని ఆక్షేపించారు. ఇదేనా ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం? అని ప్రశ్నించారు. అక్రమంగా నిర్మించిన 12 భారీ షెడ్లను వెంటనే కూల్చివేయాలి, ఉప కమిషనర్ మల్లా రెడ్డి గాజులరామారం సర్కిల్, టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన విచారణ జరపాలి. రోడ్ ఫుట్‌పాత్–బఫర్ జోన్ ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అక్రమంగా ఏర్పాటు చేసిన వి లిక్కర్ మార్ట్‌ను వెంటనే తొలగించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ ఇంచార్జి మంత్రి దిద్దిళ్ళ శ్రీధర్ బాబు అవినీతి, అధికార దుర్వినియోగం స్పష్టంగా కనబడుతున్నందున, డిప్యూటీ కమిషనర్ గాజులరామా రం పై వెంటనే విచారణ ఆదేశించి సస్పెండ్ చేయాలని నాయ కులు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో హైడ్రా కమిషనర్ కార్యాల యంలో పెద్ద ఎత్తున ఫిర్యాదు చేస్తామన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు వచ్చే వరకు ఈ ఆందోళన ఆగదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కంది శ్రీరాములు, పులి బలరాం, భీమ్ రాజ్, బీజేవైఎం శ్యామ్, దేవర రమేష్, మణికంఠ, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, లానా , మారి గణేష్, వేముల రమేష్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై వ్యక్తిని అడ్డగించి.. కత్తులతో పొడిచి దారుణ హత్య

**పాత కక్షలే రియల్ వ్యాపారిని అంత మొందించాయా?**

**కూతురును స్కూల్లో వదిలి వస్తుండగా అదును చూసి**

**చంపిన గుర్తుతెలియని దుండగులు**

**సాకేత్ కాలనీలో దారుణం**



**జవహర్ నగర్, డిసెంబర్ 8 (నినాదం):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకేత్ కాలనీలో దారుణం చోటుచేసుకుంది. స్కూల్లో కూతురుని వదిలి ఓ వ్యక్తి ఇంటికి వస్తుండగా.... అదను కోసం కాపుకాచి కూర్చున్న గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనదారుడుని అడ్డగించి... కత్తులతో విచక్షణారహితంగా నరికి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి సాకేత్ కాలనీలో చోటుచేసుకుంది. మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకేత్ కాలనీలో వెంకటరత్నం (46 )భార్యా ఇద్దరు కూతుర్లతో కలిసి నివసిస్తున్నారు. వెంకటరత్నం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం కూతురుని పాఠశాలలో వదిలి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో నడిరోడ్డుపై ఐదు మంది గుర్తుతెలియని దుండగులు వెంబడించి కత్తులతో తల మెడ భాగాల్లో పొడిచి చంపేశారు. చంపిన తర్వాత దుండగులు అరుపులు కేకలు వేస్తూ ఆటో ద్విచక్ర వాహనంలో పారిపోయారు. గమనించిన స్థానికులు జవహర్ నగర్ పోలీసులకు సమాచార అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం డాగ్ స్క్వాడ్తో పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ధావకానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాత కక్షలు ఆర్థిక లావాదేవీలే కారణమై ఉండొచ్చునని పోలీసులు భావిస్తున్నారు. దుండగులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చేపట్టామని తెలిపారు.





## అభివృద్ధి పనులను సమీక్షించిన కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్ 8 (నినాదం) :** మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ శివపురిలో జరుగుతున్నటువంటి వాటర్ వర్క్స్ రిపేర్ పనులను పరిశీలించడం జరిగినది. గత కొన్ని రోజులుగా కింద ఉన్నటువంటి నాలా డ్రైనేజీ జామ్ కావడంతో శివపురి నుండి సిసిపిఎల్ మీదుగా వెళ్ళు డ్రైనేజీ పైప్లైన్ జాం కావడం జరిగినది. మల్కాజ్గిరి కార్పొ రేటర్ శ్రావణ్ స్వామి సూచనలు మేరకు వాటర్ వర్క్స్ అధికారులు అత్యవసరంగా వేయవలసిన పైప్ లైన్ ను మెజర్మెంట్ తీసుకోవడం జరిగినది. అదేవిధంగా పాడైపోయినమాన్హోలనురి పేర్చేయడం జరిగినది. అత్యవసరంగా దాదాపు 40 మీటర్ల భూగర్భ డ్రైనేజీని సత్వర మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఎమర్జెన్సీ కోటాలో చెయ్యాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు అజయ్, ప్రణయ్, బిజెపి నాయకులు మురళి గౌడ్, రవి, రాధాకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగినది.

# పోటీ పోటీయే.. దోస్తీ దోస్తీయే



వెల్గటూర్, డిసెంబర్ 8(నినాదం న్యూస్): మండ లంలో స్థానిక సంస్థల మూడవ విడత ఎన్నికల హడావిడి రోజు రోజుకు మరింత రంజుగా మారుతుంది.అభ్యర్థులకు ఇంకా గుర్తులు కేటాయించనప్పటికీ వారి ప్రచారం మాత్రం ఊపందుకుంది.కొన్ని రిజర్వేషన్ ల స్థానాలలో అప్పటివరకు కలిసున్న మిత్రులే ప్రత్యర్థులుగా మారి బరిలో దిగుతున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక విచిత్రాలు, అనుకోని సంఘటనలు తారస పడుతున్నాయి.వెల్గటూర్ మండల కేంద్రంలో సర్పంచ్ స్థానం బీసీ మహిళ కు కేటాయించారు.దీనిలో భాగంగా అధికార పార్టీ నాయకుడు బందెల మానిక ఉదయ్,అలాగే బండమీది కవిత గౌడ్,అధికార పార్టీ రెబెల్ అభ్యర్థి వసవ్వ సత్య గిరిధర్ పోటీలో నిలవడంతో మండల కేంద్రంలో త్రిముఖ పోటీ నెలకొంది.ఎవరికి వారు నామినేషన్ వేసినప్పటికీ అభ్యర్థులకు గుర్తులు రాకపోవడంతో అభ్యర్థులు భర్తలు గత మూడు రోజులుగా గ్రామంలో తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. గుర్తులు కేటాయించాక అభ్యర్థులతో పాటు ప్రచారం చేయడానికి సిద్ధమయ్యారు.సోమవారం ముగ్గురు సర్పంచ్ అభ్యర్థుల భర్తలు ప్రచార సమయంలో కలవడంతో కాసేపు ఎన్నికల పోటీని పక్కన పెట్టి,స్నేహభావంతో ముగ్గురూ కలిసి చాయ్ తాగుతూ సరదాగా ముచ్చటించారు. ఈ దృశ్యం గ్రామ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది.పోటీ ఎన్నికల వరకేనని,దోస్తీ మాత్రం శాశ్వతమని చాటిచెప్పారు.ఏదేమైనా ఎన్నికల్లో వెల్గటూర్ గ్రామంలో సర్పంచ్ స్థానానికి ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన పోటీకి కాస్త,కక్ష పూరిత పోటీలు ఉండవని నాయకులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జమ్మికుంటలో ఆగని దొంగతనాలు

**వరుస ఘటనలతో భయాందోళనలకు గురవుతున్న ప్రజలు**

**హౌసింగ్ బోర్డు కాలనీలో చోరీ బంగారం నగదు అపహరణ**

**పోలీసులకు ఫిర్యాదు కేసు నమోదు**



జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వరస దొంగతనాలతో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాలంటే భయంతో వణికి పోతున్నారు. గత నెలలో ఒక బంగారు నగల దుకాణం సెల్ ఫోన్ షాపు కిరాణం షాపులలో దొంగతనం చేసిన దొంగను పోలీసులు పట్టుకొని జైలుకు పంపించారు. ఆ ఘటన ప్రజలు మరువకముందే గత మూడు రోజుల క్రితం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ప్రధానోపాధ్యాయుడు దామెర సుధాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లగా తాళం వేసి ఉన్న ఇంటి తాళాన్ని పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి లోపల బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు ఆభరణాలతో పాటు 30 వేల రూపాయల నగదు వెండి వస్తువులను దొంగిలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతి నుండి తిరిగి వచ్చిన సుధాకర్ దంపతులు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.. అభివృద్ధికి పట్టం కట్టండి

**2 ఏళ్ళలో ప్రతీ గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వంతో లబ్ది**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి మరిన్ని నిధులు**

**బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు హుజురాబాద్ అభివృద్ధికి విరోధకులు**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్దతుగా ప్రచారం నిర్వహించిన ప్రణవ్**





జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం): ఈనెల 11,17వ తారీఖున జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించా లని పనిచేసే అభ్యర్థులను గెలిపిం చడం ద్వారా గ్రామ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లి, మర్రిపల్లి గూడెం, వంగపల్లి,ఉప్పలపల్లి, అం బాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు.అభ్యర్థుల కోసం గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇంకా 3 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుం దని,కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించడం ద్వారా,గ్రామాల దృష్టికి వచ్చిన సమస్యలు నేరుగా పరిష్కరించే అవకాశం ఉందని అన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి,ఇంటికి చేరవేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.

**బీజేపీ,బీఆర్ఎస్ హుజురాబాద్ అభివృద్ధి నిరోధక పార్టీలు..**

హుజురాబాద్ అభివృద్ధి పట్ల బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చిత్తశుద్ధి ఉండదని,సెంటిమెంట్ డైలాగులు,బ్లాక్మెయిల్ చేయడం,సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం తప్ప హుజురా బాద్ కు చేసింది ఏం లేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే రెండేళ్లుగా ప్రజల మధ్యలో ఉం టూ, ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా గెలిచినా,ఓడినా మీకు సేవ చేస్తానని హామీ ఇచ్చినట్టుగా అవకాశం ఉన్న ప్రతి చోట తన వంతు సహాయం అందజేస్తు న్నానని అన్నారు.

**2 పెళ్లిలుగా మీ స్వార్థం ఎక్కడ?**

2 సంవత్సరాల్లో హుజూరాబాద్ ప్రజల గౌరవం నిలబెట్టుకున్న నాయకుడు లేడని,ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం హుజూరాబాద్ వైపు వస్తున్నారని,ఎమ్మెల్యే ఎన్నికైన నాటి నుండి కౌశిక్ రెడ్డి హుజూ రాబాద్ కు ఒక రూపాయి నిధులైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు?. కౌశిక్ రెడ్డి తన వింత ప్రవర్తన వల్ల హుజూరాబాద్ నియోజకవర్గ పరువు తీస్తున్నాడని,గతంలో 2 ఏళ్లుగా ఎమ్మెల్సీ గా,ప్రస్తుతం ఎమ్మెల్యే గా ఉండి హుజురాబాద్ కి ఏం చేయలేకపోయాడని ఇప్పుడు ఎమ్మెల్యే గా రీల్స్ చేసు కుంటూ గడుపోతున్నాడనీ, ఎమ్మెల్యేనే ఏం చేయనప్పుడు ఆ పార్టీ అభ్యర్థులు ఏం చేస్తారని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం మీ గడపకు,గడపకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేయ లేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తూ వస్తుందని,పదేళ్లలో ఇవ్వలేని రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలు ప్రజల్లోకి తీసుకొచ్చా మనీ, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల సమయంలో లబ్ధిదారుల భావోద్వేగానికి లోనవుతుంటే వారి ఆవేదనతో బీఆర్ఎస్ ఆడుకుందని, పదేళ్లలో ఇస్తాం అని మాయ మాటలు చెప్పి ఓట్లేయించుకున్నారే తప్ప కనీసం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచలేదని,ఇది బీఆర్ఎస్ నాయకుల పనితీరని అన్నారు.కమలాపూర్ మండల నాయకులు,గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వలాపూర్లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ప్రజా ప్రతినిధులు**

**వరస చేరికలతో కాంగ్రెస్ పార్టీలో మరింత పెరిగిన జోష్**



జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం): సర్పంచ్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి ఒక్కొక్కరు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నారు. 2 ఏళ్ళలో అభివృద్ధి చేసి చూపెట్టిన హుజు రాబాద్ కాంగ్రె స్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ మాజీ ఎంపీపీ పల్లె రాజమల్లు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మారు ముల్ల రాజేందర్, దళిత సంఘ నాయకు లు జీడి సమ్మయ్య,మాజీ వార్డ్ సభ్యులు, కుల సంఘాల నాయకులు, పలు వురు సీనియర్ నాయకులు బీఆర్ ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంకలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవే స్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### నిజాయితీతో ఆదర్శంగా నిలిచిన

# 102 పైలెట్ పంజాల సురేష్



ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 08 (నినాదం): గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవలందించడమే కాకుండా , ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్నారు 102 సిబ్బంది. ధర్మపురి సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి బుగ్గారం గ్రామానికి డెలివరీ పేషెంట్ను తరలించిన 102 అంబులెన్స్ పైలెట్ తన నిజాయితీతో ఆదర్శంగా నిలిచారు. డెలివరీ పేషెంట్ను బుగ్గారం గ్రామానికి సురక్షితంగా చేరవేసి తిరిగి ధర్మపురి ఆరోగ్య కేంద్రానికి వచ్చారు? నియమానుసారం వాహనంను తనిఖీ చేస్తుండగా క్యాబిన్లో పేషంట్లు మరిచిపోయిన బ్యాగు గుర్తించారు. వెంటనే సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రూ.10 వేల నగదు తో ఉన్న బ్యాగ్ ను సిబ్బంది యథావిధి గా పేషెంట్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా పేషెంట్ తండ్రి, బుగ్గారం మాజీ ఉపసర్పంచ్ పొన్నం సత్తయ్య 102 వాహన సిబ్బంది నిబద్ధత నిజాయితీని అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తున్న 102 సిబ్బందిని స్థానికులు అభినందించారు.తన నిజాయితీని చాటుకున్న 102 వాహన పైలట్ పంజాల సురేష్ ను ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్,జిల్లా మేనేజర్ ఐలయ్యలు అభినందించారు.

## సోషల్ మీడియా పై నిరంతర నిఘా

**-ఎస్ఐ మహేష్**


ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 8(నినాదం): గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్ట్ చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్ఐ. మహేష్ అన్నారు.ఈ మేరకు ధర్మపురి మండల ప్రజలకు పోలీస్ లు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో వాట్సప్ లో గాని, ఇతర సోషల్ మీడియా లో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాక్యాలు చేయరాదని , రెచ్చగొట్టే మెసేజ్ లు పంపరాదని సూచించారు. అన్ని వాట్స్ అప్ గ్రూప్ లు ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంల పై పోలీస్ ప్రత్యేక నిఘా పెట్టిందని , అన్నింటి పై పర్యవేక్షణ ఉన్నందున రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు, తప్పుడు ఆరోపణలు చేయడం వంటివి ప్రజలు చేయకూడదని సూచించారు. ఓటర్లందరూ తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

### కమనీయం.. రమణీయం

# దుబ్బ మల్లన్న కళ్యాణం

**ఘనంగా పెద్ద పట్నాలు దృష్టి కుంభం**

**భారీగా తరలివచ్చిన భక్తులు**



జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం): కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి కళ్యాణ మ హొత్సవాన్ని ఒగ్గు పూజారులు మేడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమనీయం రమణీ యంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుబ్బ మల్లికార్జున స్వామి దేవాలయంలో పెద్దపట్నం, స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఒగ్గు పూజారుల వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. దృష్టి కుంభం, రథోత్సవం కనుల పండుగగా మహిళల కోలాట నృత్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముద్దమల్ల రవి ఆధ్వర్యంలో కల్యాణ ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేయడంతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. దుబ్బ మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల సంతాన ప్రాప్తి లేని వారికి సంతాన ప్రాప్తి జరుగుతుందని కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మేడిపల్లి రవీందర్ బొంగోని వీరన్న గౌడ్ కమిటీ సభ్యులు మేడి పల్లి కుమార్, మహేష్ వాసవి, కోమల నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# కిడ్నాపర్ల చెర నుంచి మా బిడ్డలను విడిపించండి

**కేంద్ర మంత్రి బండి సంజయ్కు ప్రవీణ్, రామచంద్ర కుటుంబ సభ్యుల మొర**

**కిడ్నాప్ అయిన వారిని రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడి**

**విదేశాంగ శాఖతో మాట్లాడిన బండి సంజయ్**



కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం): పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువు కోసం మాలి దేశంలో పనిచేస్తున్న నల్లమాసు ప్రవీణ్ రెడి, కుమారాకుల రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ బాధితుల కుటుంబ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ప్రవీణ్ రెడ్డి తండ్రి జంగయ్యతోపాటు రామచంద్ర సహోద్యోగులు, స్నేహితులు పలువురు కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్, ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రామచంద్ర మాలి దేశంలో రూబీ కంపెనీలో ఏడాది కాలంగా ఉద్యోగం చేస్తున్నారని వారిని గత నెల 23న మాలి దేశంలోని జె.ఎన్.ఐ.ఎం అనే తీవ్రవాద సంస్థ సభ్యులు కిడ్నాప్ చేశారని వాపోయారు. ఇప్పటి వరకు వారిద్దరి ఆచూకీ లేదని, పక్షం రోజులు దాటినా ఆ దేశ ప్రభుత్వం తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తామంతా కూలీ పని చేసుకుంటూ పొలం పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నామని, తమ బిడ్డలను కిడ్నాప్ ఎందుకు చేశారో కూడా తమకు తెలియడం లేదని పేర్కొన్నారు. మాలి దేశ ప్రభుత్వంతో మాట్లాడి వారిద్దరిని కిడ్నాపర్ల చెర నుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ భారత విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయ అధికారులతో మాటాడారు. మాలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కిడ్నాపర్ల చెర నుండి తెలంగాణ వాసులను రక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడుతూ,ప్రవీణ్, రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేందుకు మాలి దేశంతో సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# మోసపోతే గోస పడతాం

**బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి**

**పారిపోయిన వ్యక్తికి మాట్లాడే హక్కు లేదు**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



జమ్మికుంట, డిసెంబర్ 8 (నినాదం): మోసపోతే గోసపడతామని కేసీఆర్ చెప్పిన విధంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, గూడూరు, భీంపల్లి గ్రామాల్లో జరిగిన రోడ్షోల్లో ఆయన మాట్లాడారు.నేను ఈ ప్రాంతం నాయకుడినే అని చెప్పుకునే ఒక ప్రజా ప్రతినిధి, ఒక్కసారి ఈ ప్రాంతంలో ఓడిపోగానే వేరే ప్రాంతాల నుంచి పోటీ చేసేందుకు వెళ్లాడు అని ప్రశ్నించారు.కానీ నేనుఈ ప్రాంతాన్ని పట్టుకుని, ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తిని.వేరే ప్రాంతం నుంచి వచ్చి "మీ నాయకుడ్ని" అని చెప్పే వారిని ప్రజలు నమ్మ కూడదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ వచ్చాక రాష్ట్ర ప్రజలకు కష్టాలు తప్పట్లేదని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారని తెలిపారు.రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటుతో రైతును రాజు చేశారని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలన్నీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే ఇప్పటికీ నడుస్తున్నాయని తెలిపారు. కళ్యాణలక్ష్మి 1,16,000తోపాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.మహిళలకు ?2500, గ్యాస్పై ?500 సబ్సిడీ, వికలాంగులకు ?6000, వృద్ధులకు ?4000 ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కదీ నెరవేర్చలేదని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ ని గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చా రు.గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, గూడూరు, భీంపల్లి గ్రామాల అభివృద్ధి కోసం పార్టీ సర్పంచ్ల ను గెలిపించాలన్నారు.



ధర్మపురి పట్టణంకు చెంది న లింబగిరి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థి శ్యామరావు శివకేశవ ఆదివారం వేము లవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కుంగ్- ఫూ , కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్ , బ్రాంజ్ మెడల్ సాధించి నట్లు పాఠశాల కరస్పాండెంట్ స్తంబంకాడి రమేష్ తెలిపారు. విజేతగా నిలిచి న శివకేశవ ఉపాధ్యాయ బృందంతో పాటు పలు వురు ప్రముఖులు అభినందించారు.

-ధర్మపురి ప్రతినిధి, (నినాదం)

### శ్రీ రామ కాలనీవాసుల

# మంచినీటి సమస్యకు పరిష్కారం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీ ప్రజలు,**

**బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్**



కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం) కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ పోచమ్మవాడ లోని శ్రీరామ కాలనీ ప్రజల మంచినీటి కష్టాలకు విముక్తి లభించింది. దాదాపు 5సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేకుండా కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అమృత్ స్కీం కింద శ్రీరామ కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి ఆదేశాలతో కదిలిన మున్సిపల్ అధికారులు అమృత్ స్కీం కింద మంచినీటి పైప్ లైన్ వేసి మంచినీరు సౌకర్యాన్ని కల్పించారు. ఈ మేరకు బిజెపి కాంటెస్ట్ కార్పొరేటర్ మాసం గణేష్, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి సోమవారం రోజున కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ , బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి , నల్ల కనెక్షన్ ను ప్రారంభించారు . ఏళ్ల తరబడి గా కాలనీ ప్రజలు ఎదురుచూసిన మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి , మున్సిపల్ కమిషనర్ , అధికారులకు బిజెపి కాంటెస్ట్ కార్పొరేటర్ మాసం గణేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి బాలలే రేపటి దేశ నిర్మాతలు

**లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు**



కోరుట్ల, డిసెంబర్ 8: నేటి బాలలకు అందించే సహాయం రేపటి భారత దేశ నిర్మాణానికి పునాది లాంటిదని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు కోదండరాం అన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కొమ్ముల నిఖిత్ రెడ్డి %--% అఖిల దంపతుల పెళ్లి రోజు అంబేద్కర్ స్కూల్ లో వంద మంది విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఓర్పుతో మార్పు తీసుకొని వచ్చేందుకు సేవా భావంతో విద్యార్థులకు అందించే ప్రతి సహాయం, రేపటి బలమైన భారత నిర్మాణానికి మూలంగా పేర్కొంటూ విద్యార్థుల ముఖా ల్లో కనిపించిన వెలుగు,అసలు అందం ప్రతిబింబిస్తుందన్నారు. గౌరవ అతిథిగా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుంటుక చంద్రప్రకాశ్, లయన్స్ గాలిపెల్లి వెంకట్, లక్ష్మయ్య, లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి, ఎలేటి లక్ష్మా రెడ్డి, నల్లా గంగాధర్, గుంటుక సురేష్ బాబు, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, స్వరాజ్, పోతని ప్రవీణ్, అజయేందర్ రావు, కల్లెం గంగా రెడ్డి, రాజేంద్రప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఓపెన్ ఇంటర్ నేషనల్

# కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన గణేష్**



ధర్మపురి ప్రతినిధి,8 డిసెంబర్ (నినాదం): ఆత్మరక్షణ,ఫిట్నెస్ క్రీడానైపుణ్యాల ప్రదర్శనలో భాగంగా యువతలో కిక్ బాక్సింగ్ పై ప్రజాదరణ పెరుగుతోందని కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్ అన్నారు.ఈనెల 6 , 7 తేదీల్లో సంగారెడ్డి జిల్లాకేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లోసీనియర్జిపాయింట్ ఫైట్ 50 కేజీల విభాగంలోధర్మపురి మండలం తుమ్మెనాలకు చెందిన మామిడిపెల్లి గణేష్ గోల్డ్ మెడల్ సాధించినట్లు కోచ్ కస్తూరి ప్రవీణ్ తెలిపారు. కిక్బాక్సింగ్ చారిత్రాత్మకంగా వివిధ సాంప్రదాయ శైలులు, అంశాల కలయిక నుండి ఏర్పడిన హైబ్రిడ్ మార్షల్ ఆర్ట్గా ప్రసిద్ధి చెందిందని క్రీడల్లో యువత తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని , తద్వారా దేశ విదేశాల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రవీణ్ అన్నారు.వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో 4వ తేది నుండి 8 వతేదీ వరకు న్యూఢిల్లీలో జరుగనున్న ఓపెన్ ఇంటర్ నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు సైతం గణేష్ ఎంపికైనట్లు తెలిపారు.గోల్డ్ మెడల్ సాధించిన గణేష్ను కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, ధర్మపురి కోచ్ కస్తూరి ప్రవీణ్ తో పాటు ధర్మపురికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

### గుండెపోటుతో

# ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీపీ గౌష్ ఆలం**



కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం): కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా,సోమవారం రోజున మృతి చెందారు. గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు.డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

### ప్రపంచ పటంలో

# హైదరాబాద్ స్థానమే ధ్యేయం

**-స్టాళ్లను పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్, డిసెంబర్ 8(నినాదం): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తో పెట్టుబడులకు హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీ స్వర్గధామంగా ఆవిష్కృతం కానుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైసింగ్ స్లోగన్ కు ప్రపంచ దేశాలు ఫిదా అయ్యాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ కు సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై ప్రపంచ దృష్టిని ఆకర్శించేలా ఉన్న స్టాళ్లను పరిశీలించారు. టాప్ మోస్ట్ కంపెనీస్ ఇన్వెస్ట్మెంట్తో తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయని, హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు వరల్డ్స్ లార్జెస్ట్ కంపెనీస్ ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన విధానాలతో గ్లోబల్ సమ్మిట్ అదుతేలు సృష్టిస్తోందని అన్నారు. కంపెనీల ఏర్పాటుకు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వాతావరణం అనుకూలంగా ఉంటుందని అనుమతుల వేగవంతానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని సుడా చైర్మన్ తెలిపారు.

# ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన



**నల్లబెల్లి, డిసెంబర్ 8 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయనున్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల నియమావళి ఎన్నికల ఖర్చుల నియంత్రణపై ప్రత్యేక అవగాహనా సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సదస్సులో మాట్లాడిన మండల తహసిల్దార్ ముప్పు క ృష? మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పారదర్శకత, నైతిక విలువలు, చట్టబద్ధత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఖర్చులను సరైన విధంగా లెక్కలు పెట్టడం, రికార్డులు నిర్వహించడం, ఖర్చుల పరిమితులను పాటించ డం ప్రతి అభ్యర్థి బాధ్యత అని తెలిపారు. నిబంధనలు ఉల్లం ఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో చంద్రకళ మండల ప్రత్యేక అధికారి, శు భ నివాస్,ఎంపీడీఓ, ఎస్ఐ, ఖీరు నాయక్,మండల ఎలక్షన్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ పాల్గొని అభ్యర్థులకు ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్, ఖర్చుల నమోదు విధానం, అనుమతుల తీసుకునే ప్రక్రియ, నిషేధిత చర్యలు వంటి అంశాలపై సమగ్రమైన వివరాలు అందించారు. అభ్యర్థులకు రోజువారీ ఖర్చుల రిజిస్టర్, సెల్ఫ్ డిక్లరేషన్ ఫార్ములు, ఎన్నికల నియమావళి పుస్తకలు అందజేశారు. అనంతరం అభ్యర్థులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. నిబద్ధతతో, పారదర్శకంగా ఎన్నికలలో పాల్గొనాలని అధికారులు సూచించారు.

# ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తాం

**7వ వార్డు సభ్యులు ఐతరాజు సరిత సత్యం**



**మునుగోడు డిసెంబర్ 8 (నినాదం) :** గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, మునుగోడు గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యులుగా అవకాశం ఇవ్వాలని ఇస్తే వార్డుని అన్నీ విధాలుగా అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేస్తామని 7వ వాడు సభ్యులు ఐతరాజు సరిత సత్యం అన్నారు. సోమవారం వార్డులో పర్యటించి గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం సరిత సత్యం మాట్లాడుతూ, వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, సీసీ రోడ్డు సమస్య డ్రైనేజ్ సమస్య ఐ మాక్స్ లైట్లు రకరకాల సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలన్నీ తొలగిపోవాలంటే ప్రజలందరూ తనకు ఒక్కసారి సహకరించి అవకాశం ఇస్తే అభివ ృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అన్నా మీ ఓటు మాకే వేయండి. అక్కా, తమ్ముళ్లు, చెల్లెలు మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి గుర్తుకు వేసి తనను ఆశీర్వదించాలని, ఓటర్లను వేడుకున్నారు. ప్రజా సమస్యలు పరమావధిగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారం దిశగా ముందుకు వెళ్తానని. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని, ఓటర్ దేవుళ్లను వేడుకున్నారు. ప్రజా సమస్యలపై అనుభవం ఉన్నదని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించేందుకు క ృషి చేయాలని వేడుకున్నారు. అనుభవం లేనివారు ఎన్నో మాయమాటలు చెప్తారని వారి మాయమాటలు విని మోసపోవద్దని, మీకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజాసేవ లక్ష్యంగా పనిచేసే తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను వేడుకున్నారు. తాత మీ ఓటు నాకే వెయ్యాలి. అవ్వ మీ అమూల్యమైన ఓటు ను వేసి మీ మనుమరాలు సరిత సత్యం ను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన ద ృష్టికి తీసుకువస్తే పరిష్కరించేం దుకు తాను సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.

# దోషులను శిక్షించకపోతే రాజకీయ యుద్ధమే

**పోలీసుల చిత్రహింసతోనే రాజేష్ దుర్మరణం**

**న్యాయం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్‌ను కలుస్తా**

**ఎస్పీకి మరోసారి ఫిర్యాదు**

**మంత్రి ఉత్తమ్ స్పందిస్తాడనే నమ్మకం ఉంది**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**



**కోదాడ/నినాదం:** కర్ల రాజేష్ పోలీసుల చిత్రహింసలతోనే దుర్మరణం పాలయ్యారని ఆయన మృతికి కారణమైన పోలీసులను అరెస్టు చేసేంతవరకు దశలవారీగా ఉద్యమాలు నిర్వహించి అప్పటికీ న్యాయం జరగకపోతే తమ జాతి హక్కుల పరిరక్షణకు ఉనికిని కాపాడుకునేందుకు ఇక .ముఖ్యమంత్రి రేవంత్ తో రాజకీయ యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క ృష? మాదిగ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.. సోమవారం కోదాడ వర్తక సంఘం ఆవరణలో ఆయన ఆ సంఘ ముఖ్య నాయకులతో కలిసి రాజేష్ మ ృతి పై పలు అనుమానాలు లేవనెత్తుతూ విలేకరులతో సుదీర్ఘంగా వివరిస్తూ మాట్లాడారు... రాజకీయ ఒత్తిడియో మరిఏ కారణమో కానీ దోషులను కాపాడుకునేందుకు కుట్ర జరుగుతుందని అదే వారి సామాజిక వర్గం అయితే ఇప్పటికే కేసులు బనాయించేవారని పేర్కొన్నారు. .. రాజేష్ తల్లితో మరోసారి ఎస్పీకి ఫిర్యాదు చేసి బుధవారం సూర్యాపేట లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి దోషులను శిక్షించకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ ను కలుస్తానని సిపిఐ సిపిఎం తదితర ప్రధాన పార్టీల నాయకుల ను కలిసి మద్దతు కోరతానన్నారు..... సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతి వ్యవహారంపై నవంబర్ ఐదు న తీసుకెళ్లిన రాజేష్ చివరకు శవంగా ఇంటికి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు... రాజేష్ మ ృతికి పోలీసులే కారణమని ఆయన పలు అనుమానాలను లేవనెత్తారు.. నవంబర్ 4న కేసు నమోదు చేసి అరెస్టు చేసి జమానత్ పై వదిలివేసి 5న తిరిగి పోలీసులు తీసుకువెళ్లి 10నశవంగా అప్పగించారు అన్నారు.. పోలీస్ స్టేషన్లో భోజనం ఇచ్చేందుకు వెళ్లినప్పుడు కూడా తన కుమారుని చూపించలేదని. ఒక అజ్ఞాత వ్యక్తి వెనుక బైక్ పై తాను పనిచేసే బంకు వద్దకు వెళ్లాడని బైక్ డ్రైవింగ్ చేసే వ్యక్తి ఎవరో ఇప్పటికీ పోలీసుల నిర్ధారించలేదన్నారు.... కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలకు బాధ్యుడై న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ కలుస్తానని... దోషులను శిక్షించేందుకు.. ముఖ్య మంత్రితో మాట్లాడేందుకు చొరవ చూపుతారనే నమ్మకం ఉన్నట్లు పేర్కొన్నారు.. గతంలో భువనగిరి ప్రాంతంలో లాకప్ లో మ ృతి చెందిన మరియమ్మ విషయమై పిసిసి అధ్యక్షుడిగా ఉత్తంకుమార్ రెడ్డి దురటనను ఖండించడంతో పాటు గవర్నర్కు లేఖ రాసిన విష యాన్ని ఆయన గుర్తు చేశారు.... అయితే ఇప్పటివరకు రాజేశ మ ృతి పై వాస్తవాలేంటో పోలీసులు వివరణ ఇవ్వకపోవడం వెనుక మతలబెంటో అర్థం కావడం లేదని .తాము చేసిన తప్పును సరిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయకపోవడం విచారకరమన్నారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ.. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు ,నాయకులు కొండపల్లి ఆంజనేయులు ,కోటేష్ సత్యరాజు, కనకయ్య, నాగరాజు, శ్రీను ,సూరి ,నవీన్, సాయి, టిఆర్ఎస్ నాయకులు లలిత ,చీమ శ్రీనివాస్ ,సుందర్ బాబు నరసయ్య సామాజిక కార్యకర్త శైలజ పాల్గొన్నారు.

# ఎడాకుల సరోజన సంపత్ రెడ్డి మామిండ్ల వీరయ్య పల్లి ప్రజలకు హామీలు

**పంచాయతీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం**



**నల్లబెల్లి, డిసెంబర్ 8(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మామిండ్ల వీరయ్యపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎడాకుల సరోజన సంపత్ రెడ్డి ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుతం తమ పార్టీ స్థానికంగా అధికారంలో ఉన్న నేపథ్యంలో, గ్రామ ప్రజల సమస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు.సమావేశంలో అభ్యర్థి పేర్కొన్న అంశాలు,గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను పూర్తిచేయడానికి క ృషి చేస్తానని చెప్పారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందించే విషయంలో సహాయం చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో ఉన్న అనుబంధం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్,లకు సంబంధించిన చర్యల్లో సహకారం అందిస్తానని అన్నారు.గతంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రస్తావన చేస్తూ, గ్రామానికి ఇప్పటికే 9 ఇండ్లు మంజూరైనట్లు, భవిష్యత్తులో రెండవ విడతలో మరిన్ని ఇండ్లు వచ్చేలా క ృషి చేస్తానని చెప్పారు.శ్మశాన వాటికలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే కాకుండా, బతుకమ్మ ఆట స్థలం, విగ్రహ వ్యవస్థాపన వంటి అంశాలపై గ్రామస్థుల సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు.సంవత్సరానికి ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తానని,గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం,పచ్చదనం%--%పరిశుభ్రత, కరెంట్ వైర్ల%--%స్తంభాల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు.గ్రామ అభివ ృద్ధియుని ప్రతి రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానని, నాయకుడిగా కాదు, సేవకుడిగా మీ ముందుకు వస్తున్నాను అని సమావేశంలో అన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాము

ఆదరించండి..

# అభివృద్ధి చేసి చూపిస్తా

**అన్‌సాన్‌పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**సర్పంచ్ అభ్యర్థి బానోత్ దివ్యరాజ్‌కుమార్ (ఢిల్లీ రాజు)**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** సర్పంచ్ ఎన్నికల్లో తనను ఆదరించి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విదాలుగా అభివ ృద్ధి చేసి చూపిస్తానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం అన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోత్ దివ్య రాజ్‌కుమార్ అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈసారి సర్పంచ్ రిజర్వేషన్‌లో అవకాశం రావడంతోనే తాను పోటీలోఉన్నానని అన్నారు. గ్రామాభివ ృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామాన్ని ఆదర్శగ్రామంలా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తానని ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం మీ దరికి చేర్చేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, మురికి కాల్వలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక ద ృష్టి పెట్టి నిరంతరం మీ సేవకురాలిగా పని చేస్తానన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఆమె అభ్యర్థించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**మహాముత్తారం, డిసెంబర్ 08(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా. చల్లా మధుసూదన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పెగడపల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ని పరిశీలించి, కావాలిసిన సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రమింగ్ అధికారి డా. సందీప్, డా. దీప్తి, డీడీఎం మధుబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**మహాదేవపూర్ డిసెంబర్ 8, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు లోని శ్రీ మల్లికార్జున స్వామి బోనాల జాతరలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శైలజ దంపతులు స్వామివారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడి ని ప్రార్థించినట్లు వారు వివరించారు. మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆలయ నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వప్న తో పాటు పలువురు పాల్గొన్నారు.

సర్పంచ్‌లను గెలిపించే బాధ్యత మీది

# అభివృద్ధి చేసే బాధ్యత నాది


**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు డిసెంబర్ 8 (నినాదం)** మునుగోడు మండలం లోని సింగారం, ఊకొండి, పులి పలు పుల, కొరటికల్ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని పరిశీలించి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు ప్రజలతో మమేకమయ్యారు మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల గుర్తులపై ఓటేసి గెలిపించి గ్రామాభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులను కోరారు... మొదట సింగారం గ్రామానికి చేరుకుని గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను త్వరలోనే అభివ ృద్ధి చేస్తామని గ్రామంలోని ప్రధాన రోడ్డు వెడల్పు నిర్మాణం చేపడతామన్నారు... అనంతరం ఊకొండి గ్రామానికి చేరుకొని గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు కూడా గత ప్రభుత్వాలు ఇవ్వలేకపోయామని ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు.. గతంలో రేషన్ బియ్యం తినలేక అమ్ముకునే వారిని ఇప్పుడు ప్రతి ఒక్కరూ రేషన్ ద్వారా ఇచ్చే సన్నబియ్యాన్ని వండుకొని తింటున్నారని గుర్తు చేశారు.. ఉకొండి నుండి తాళ్ల వెల్లంల వరకు రోడ్డు వెడల్పు పనులు చేపడతామని, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటి ని తీసుకొచ్చే కాల్వ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు...పులిపలుపుల గ్రామానికి నాకు ఆత్మీయ అనుబంధం ఎక్కువని, పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్య వాలంటీర్లకు ప్రతినెల 40 వేల రూపాయల వేతనం సొంతంగా ఇస్తున్నానని ఈ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడిని నిర్మించి ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా చేస్తానన్నారు... బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి తన సొంత డబ్బులతో కాల్వ తవ్వించి పులిపలుపుల చెరువులోకి నీటిని తరలించామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అభివ ృద్ధి చెందడంతో పాటు పులిపలుపుల గ్రామస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి తీసుకొచ్చానని, రాబోయే రోజుల్లో గ్రామాలలో కరెంటు సమస్యలు ఉండకుండా అదనంగా 24 సబ్ స్టేషన్‌లను మంజూరు చేయించాను అన్నారు.. కొరటికల్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో జాబితా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తను బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించండి అని కోరారు.

## అధికార పార్టీకి షాక్

**- బీఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ నాయకుడు**



**మహాముత్తారం, డిసెంబర్ 08(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల వేళ అధికార పార్టీకి మహాముత్తారం మండలంలో షాక్ తగిలినట్లు అయింది. మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల మధూకర్ రెడ్డి కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం మంథని మాజీ ఎంఎల్ఎ ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు

## సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వివిధ సమస్యలపై వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆరుగురు అర్జీదారులను వ్యక్తిగతంగా కలుసుకుని వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ద్వారా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వినతులను నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించేలా సూచనలు జారీ చేశామని పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతగా పనిచేస్తున్నట్లు ఎస్పీ స్పష్టంచేశారు.

తేమశాతం పరిశీలించి

# కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు. సోమవారం రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి, రేగొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పిపిసీ ఇన్‌చార్జులకు కొనుగోలులో సూచనలు జారీ చేశారు.రైతులు తీసుకు వచ్చే ధాన్యంలో రోజువారి తేమ శాతాన్ని ఖచ్చితంగా పరిశీ లిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ కాగానే టాబ్ ఎంట్రీలను 24 గంటల్లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మాయిచ్చర్ అప్డేట్ రిజిష్టర్, రోజు వారి కొనుగోలు రిజిష్టర్లను పరిశీలించి రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట డిసిఓ వాల్యా నాయక్, ఎసి ఎస్వో వేణు, సివిల్ సప్లైస్ ఆర్ ఐ రాజు, రేగొండ ఆర్ఐ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ కండువాతో

# శనిగరంలో రాజకీయ వేడి

**నల్లబెల్లి, డిసెంబర్ 8(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలో స్థానిక ఎన్నికలు దగ్గరవుతున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంతో మారుతున్నాయి. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు గులాబీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సొసైటీ అధ్యక్షుడు సుంకరి రమేష్, మాజీ వార్డు మెంబర్ పొన్నం రవి గౌడ్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ దండు రాజు, కుర్మిల్ల రాజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అధికారికంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికల సందర్భంగా కండువాలు కప్పి స్వాగతం పలికిన బిఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్,మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని మళ్లీ బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారు.గ్రామాల్లో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ఖాయం అని నమ్ముతున్నాము.గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయింది ఏమీ లేదని ప్రజలు స్పష్టంగా గుర్తించారు. 420 హామీలు ఇచ్చి, 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.ఒక యూరియా బస్తా కోసం తెలంగాణ రైతాంగం పడుతున్న ఇబ్బందులు ప్రజల అసంత ృప్తిని మరింత పెంచాయన్నారు.ఈ ఎన్నికల్లో తమ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి అశోక్, కక్కెర్ల శోభన్, బసవరాజుల భాస్కర్, నీలం సుధాకర్, కొలగని జంపయ్య, దండు శ్రీనివాస్, ఉట్కూరి రాజేందర్, ఉట్కూరి శ్రీనివాస్, బూర శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు పోలేపాక రాజు, మామిడి పల్లి రాజు, పూజారి రాజు, పూజారి రంజిత్, ఓరుగంటి రాజు తో పాటు అనేక గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపరిచిన

# అభ్యర్థులను గెలిపించాలి

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ డిసెంబర్ 8( నినాదం):** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్ని కల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం వేములపల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రచారంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవిమిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే తనయులు, యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ లు గడప గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే, రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చిందన్నారు. ప్రతీఒక్కరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు..

## చిన్నారుల విక్రయాలను చేయరాదు

**మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్**



**మిర్యాలగూడ డిసెంబర్ 8 (నినాదం) :** బాల్య వివాహాలు, పిల్లల విక్రయాలు, దత్తత ఇవ్వటం లాంటి చేయరాదని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ అన్నారు. సోమవారము మున్సి పల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది .ఈ మాట్లా డుతూ సమాజంలో బాలల పైన జరుగుతున్నటువంటి అక ృత్యాలు ఆరు రకాలుగా ఉన్నాయని అందులో మొదటిది బాల్య వివాహాలని పిల్లలను అమ్మడము దత్తత ఇవ్వడం వంటివి ఉన్నాయని అదేవిధంగా పిల్లలు గంజాయి ,సిగిరెట్, డ్రగ్స్ వంటి విషపూరితమైన పదార్థాలు సేకరిస్తున్నట్లు ఉన్నాయని వీటన్నిటీమీద పిల్లలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అందుకోసము బాలల పరిరక్షణ సమితి విశిష్టంగా పనిచేయాలని అన్నారు. సిడబ్ల్యుసి చైర్మన్ చింతా క ృష్ణ గణేష, మమత వెంకన్న స్వఛరేద సంస్థ నిర్వాహకులు దారం మల్లేష్, మెప్మా టిఎంసి బక్కయ్య శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, సతీష్ రమని పాల్గొన్నారు.

వార్డ్ స్థానాలను

# కైవసం చేసుకోనున్న బిజెపి



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 8(నినాదం న్యూస్):** పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రా మాల అభివ ృద్ధికి తోడ్పడాలని నీలికుర్తి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థి ఆకుల హరిక ృష? అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు మాట్లాడుతూ..బీజేపీతోనే గ్రామాల అభివ ృద్ధి సాధ్యమన్నారు.ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలకు నేరుగా అందజేసి అభివ ృద్ధికి బాటలు వేస్తున్నారాని చెప్పారు.పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆకుల హరిక ృష?,ఏడవ వార్డు సభ్యులు ఆకుల సుశీల,మూడవ వార్డు సభ్యులు రాసాల నవ్య, అభ్యర్థులు గెలుస్తున్నారని దీమా వ్యక్తం చేశారు.గ్రామంలో మొత్తం ఓట్లు 604 ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ తోవలోనే నడుస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి 17 శాతంతోనే సరిపెట్టిందని మండిపడ్డారు. ఆరుగ్యారెంటీల అమలు చేస్తామని చెప్పి రెండేళ్లయినా పట్టించుకోవడం లేదన్నారు.ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు.డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ తమ సొంత డబ్బులు వెచ్చించి అభివ ృద్ధి పనులు చేపడితే బిల్లులు ఇవ్వకుండా వారిని అప్పుల పాలు చేసిందని ఆవేదన వెల్లడించారు.మోడీ పాలనలో దేశం అభివ ృద్ధిలో దూసుకుపోతుందన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు**

**స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపిఎస్**

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 8.(నినాదం):** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.



# రాష్ట్రస్థాయికి బాక్సింగ్ పోటీలకు కొమురం భీమ్ జిల్లా బాక్సర్ల ఎంపిక



**కాగజ్ నగర్ డిసెంబర్ 8(నినాదం) :** కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు జోనల్ స్థాయి అండర్-14 బాక్సింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కాగజ్‌నగర్ రూరల్ సీఐ కే.కుమారస్వామి, రూరల్ ఎస్ఐ సందీప్‌కుమార్ ప్రారంభించారు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అండర్-14 విభాగంలో విక్రమ్ తేజ 28-30 కిలోల వర్గంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు అండర్-19 విభాగంలో సుమిత్ తివారి 63-67 కిలోల వర్గంలో గోల్డ్, అంకిత్ 57-60 కిలోల వర్గంలో గోల్డ్, ప్రభాత్ 69-75 కిలోల వర్గంలో గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు. త్వరలో వరంగల్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో వీరు పాల్గొంటారని ఎస్‌జిఎఫ్ సెక్రటరీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూర్ల మధు, సెక్రటరీ మధురై శేఖర్, జెడ్పీఎస్ పీడీ ఇంద్ర, సీనియర్ పీడీ సంభాషరావు, సీనియర్ బాక్సర్లు సాయి, శివ, వంశీ పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్, బాలాజీప అనుకోడ, రవీంద్ర నగర్ 1, రవీంద్ర నగర్ 2 లో నిన్న సాయంత్రం విస్తృతంగా పర్యటించి భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు (కత్తెర్ల మల్లేష్, దుర్గం కృష్ణ, శంకర్ మండల్, సుచిత్ర పరేష్ రాయ్ ) లను గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు. సోమవారం దహేగాం మండలంలోని చిన్నరాస్పల్లి, గెర్రె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భాజపా సర్పంచ్ అభ్యర్థులు చౌదరిస్త్రారి దుర్గం మల్లీశ్వరి లకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. హత్తిని, దహేగాం గ్రామాల్లో నారా వనజ శ్రీనివాస్, రాపర్తి జయ ధనుంజయ్ లకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ఆయా గ్రామాల ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇటీవల కేంద్రం గ్రామ పంచాయతీలకు రూ.1200 కోట్ల నిధులను విడుదల చేసిందని, ఎన్నికలు పూర్తయిన తర్వాత రూ. 3000 కోట్ల కేంద్ర నిధులు వస్తాయని, దానితో గ్రామాల్లో మౌలిక వసతుల సదుపాయాన్ని కల్పిస్తామన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామ పంచాయతీల నిర్వహణకు కూడా నిధులు కేటాయించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. తాను చొరవ తీసుకొని గూడెం - బాబాసాగర్ డబుల్ రోడ్డు మరియు తలోడి - బాలాజీ అనుకోడ డబుల్ రోడ్డు మంజూరు చేయించానని, త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు కల్వర్టుల నిర్మాణం కోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను వినియోగిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తో పాటు కొప్పుల శంకర్, దామోదర్, తిరుపతి గౌడ్, వెంకన్న, రాజు, మల్లేష్, మహేష్, సురేష్, తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# నిర్మల్‌కు రానున్న 300 మంది సాధువులు



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 8.(నినాదం):** ఉత్తర భారతదేశం నుంచి 300 మంది సాధు, మహాత్ములు, సత్పురుషులు ,సిద్ధ పురుషులు గోదావరి పరిక్రమ (ప్రదక్షిణ ) నిమిత్తంగా బయలుదేరి ఈనెల 9 న నిర్మల్ చేరుకుంటున్నారని స్వాగత కమిటీ సభ్యుడు అరుణ్ శర్మ సోమవారం ప్రకటనలో తెలిపారు. గోదావరి నది నాసిక్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర బాసర మీదుగా కాళేశ్వరం చేరుకుని, అక్కడి నుంచి భద్రాచలం తర్వాత రాజమండ్రి అంతర్వేదిలో తల్లి సముద్రంలో విలీనం అవుతుందన్నారు. మొత్తం ఈ యాత్ర 15 రోజులు సాగుతుందన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్మల్ కి చేరుకుంటుందన్నారు. కాబట్టి స్వాగత కమిటీ ఆధ్వర్యంలో వారికి స్థానిక ఈద్గామ్ చౌరస్తా వద్ద స్వాగతం పలికి , భారీ శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,వ్యాపార, కుల, ఉద్యోగ సంఘాలు ,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ,ఆశీర్వచనం పొందాలని కోరారు.

# ఇంటింటి ప్రచారంతో ఓటర్ల మనసులు గెలుచుకుంటున్న సుంకరి రాజ్‌కుమార్

**అభివృద్ధి ఆశతో రాజ్‌కుమార్‌కు గ్రామస్తుల మద్దతు**

**చెత్త డబ్బా గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు**





**గోదావరిఖని, డిసెంబర్ 8 (నినాదం):** సుందిళ్ల గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థి సుంకరి రాజ్‌కుమార్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ మరింత వేగం అందుకుంటోంది. ఇంటింటి ప్రచారంలో ఆయనకు గ్రామస్తుల నుంచి రావుతున్న ఆత్మీయ స్వాగతం, విశ్వాసపూర్వక స్పందన ప్రత్యేక ఆకర్షణగా మారింది. మర్యాదగాతో పలుకరించి, అన్నాఅయ్యల మాదిరిగా ఆశీర్వాదం కోరుతున్న రాజ్‌కుమార్‌ను ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఆహ్వానిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం తనదైన శైలిలో, స్పష్టమైన దార్శనికతతో ముందుకు సాగుతున్న ఆయన ధోరణి ప్రజల్లో మంచి నమ్మకాన్ని కలిగిస్తోంది.గ్రామంలో శుభ్రత, రోడ్ల అభివృద్ధి, తాగునీటి వసతి, యువత అభివృద్ధి వంటి అంశాలపై రాజ్‌కుమార్ వివరిస్తున్న ప్రణాళికలు ఓటర్ల హృదయాలను గెలుచుకుంటున్నాయి. మా గ్రామం మారాలంటే ఇలాంటి నాయకుడు అవసరమని పలువురు గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.ప్రజల నుండి వస్తున్న అపారమైన మద్దతుతో రాజ్‌కుమార్ ప్రచారం మరింత ఉత్సాహంగా మారింది. చెత్త డబ్బా గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తమను తాము భాగస్వాములను చేయాలని ఆయన కోరగా, పెద్ద ఎత్తున గ్రామస్థులు ఆయనకు భరోసా ఇస్తున్నారు.

# ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పోలింగ్. డిసెంబర్ 9న రెండో విడత,డిసెంబర్ 12 న మూడో విడత పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం**



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్8(నినాదం) :** ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్గించాలని, ఆసమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు.ప్రతి మండల ఎంపిడిఓ కార్యాల యంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్,వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్దంగా ఉండాలని, ఫారం 14,ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ, నిబంధనలపై రిటర్నింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని లేని పక్షంలో సిబ్బంది నుంచి సరైన పద్ధతిలో పని తీసుకోవడం సాధ్యం కాదని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారం భం అవుతుందని, కౌంటింగ్ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశం గుర్తుంచుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు.పోలింగ్, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎంపిక పూర్తయి, ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు రిటర్న్ అధికారుల, ఎన్నికల సిబ్బంది పూర్తి బాధ్యతగా ఉండాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేం దర్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ, పరిశ్రమల మంత్రిగా శ్రీధర్ బాబు విఫలం

**రెండేళ్ల పదవి కాలం వృదా**

**నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతా : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**మంథని టౌన్ డిసెంబర్ 08 (నినాదం):** రెండేళ్లలో కనీసం రెండు వందల మందికి ఉద్యోగాలు ఇప్పించలేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల దుద్దిన శ్రీధర్ బాబును మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శించారు. సోమవారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సెంటిలియోన్, టీ వర్క్ కంపెనీల ఆఫీస్‌లను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారని అయన తెలిపారు. మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్నరన్నారు. రెండేళ్ల కాలంలో మంథనికి కేవలం రెండు సంస్థలు తీసుకువచ్చి గొప్పలు చెప్పుకున్నారని, రెండు సంస్థల్లో కేవలం 22మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీసీ ఎస్సీ, మైనార్టీ కులంలో పుట్టకపోయినా బ్రాహ్మణుడిగా పుట్టినా మీ కోసమే పనిచేస్తున్నానని చెప్పన్న మంథని ఎమ్మెల్యే ఆనాడు ఈ కులంలో పుట్టాలని అనుకున్నానా పుట్టడమే నా తప్పా అని అన్నారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ వర్గాల్లో పుట్టకపోయినా మీ కుటుంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా అధికారం ఇస్తున్నారని, రాజ్యాంగం గురించి అర్థం కాకనే మోసపోతున్నారని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నాడని, రాజ్యాంగంలో ఉన్న అంశాలు మీకులంలో పుట్టకపోయిన వాళ్లకు మా వర్గాలకు ఏం ఉన్నదో తెలియదని, కానీ రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ, దుద్దిళ్ల కుటుంబానికి రాజ్యాంగంలో ఏం ఉందో తెలుసుకదా అన్నారు. దేశంలో పదేండ్లు రిజర్వేషన్‌లు ఉండాలని, ఎక్కువైతే మరో పదేండ్లు ఉండాలని, అందరూ సమానంగా బతుకాలని, సమానంగా ఎదుగాలని రాసిపెట్టిన అంశం మీకు తెలుసో తెలియదో సమాధానం చెప్పాలన్నారు. 78ఏండ్ల స్వతంత్ర్యంలో 50ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని ఏలితే 40ఏండ్లుగా మంథని నియోజకవర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం ఏలుతాందని అన్నారు.మంథని ఎమ్మెల్యే మంథనికి తీసుకువచ్చిన సెంటిలియోన్ కంపెనీ ద్వారా 17మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారికి రూ.12నుంచి 15వేల జీతాలు ఇస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు. పదే పదే ఈ కులంలో పుట్టాలని అనుకోలేదని అంటుంటే మోసపోయిన ప్రజలు మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తే అమెరికా చైనా ఎక్కడెక్కడో దేశాలకు పోయి వందల కోట్లు తెస్తున్నా అనిచెప్పన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అందులో ఒక్క రూపాయైనా మంథనికి తీసుకువచ్చాడా అని ప్రశ్నించారు. టీవర్క్స్ కంపెనీ అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొప్పగా ఆలోచన చేసి మాజీ సీఎం, మాజీ మంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వరంగ సంస్థలో మంథని ఎమ్మెల్యే తండ్రి పోటో ఎందుకు పెట్టినట్లోనని అన్నారు. మీ సొమ్ము ఈప్రాంత ప్రజలకు చెంచడు నీళ్లు పోయకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు మీ తండ్రి పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే మీ కుటుంబం మాత్రమే అమెరికా వెళ్లాలే కానీ ఇక్కడి వాళ్లు ఎవరూ వెళ్ల కూడ దన్నదే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన అని అన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ది బూర్జువా మెంటాల్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. మీ సొంత ఊరు ధన్వాడలోఒక బెంచీ వేయకుండా ఐదురూపాయల సాయం చేయకుండా ఒక్కరికి ఉద్యోగం ఇప్పించలేదన్నారు. తాను మంథని ఎమ్మెల్యేలా హైదరాబాద్‌లో పుట్టలేదని, ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేయాలన్నదే తన తపన అని, ఈ క్రమంలో మీ మెడలు వచ్చి ప్రజలకు పని చేయించడానికే మా పోరాటం అన్నారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి అధికారంలోకి రావచ్చనే అహంకారం మంథని ఎమ్మెల్యేదని, కానీ నీరో చక్రవర్తిలాంటి వాళ్లే మట్టిలో కలిసి పోయారని, ప్రజలు చైతన్యం అవుతున్నారని ఆయన అన్నారు. తమపై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను కొనుగోలు చేసినా, తమను జైలుపాలు చేసినా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, కంఠంలో చివరి శ్వాస ఉన్నంత వరకు దుద్దిళ్ల కుటుంబం వేల కోట్ల సంపాదనపై ఉన్న దృష్టి మీద సమాజాన్ని మెల్కొపేలా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**గోదావరిఖని, డిసెంబర్ 8 (నినాదం):** రెండో విడత పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను అధికారులు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం జూలపల్లి, ధర్మారం, అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లు పరిశీలించారు.డిసెంబర్ 9న జరగనున్న పోలింగ్ సిబ్బంది శిక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సజావుగా చేయాలని ఆదేశించారు.పోలింగ్ డ్యూటీ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించే సమయంలో ఫారం%-%14, డ్యూటీ ఆర్డర్ తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. రెండో విడత సిబ్బంది డిసెంబర్ 9న తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.బ్యాలెట్ పత్రాల ముద్రణ, పంపిణీ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కలెక్టర్ పర్యటనలో ఎంపీడీవోలు, ఎం.పి.ఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ





**మంథని టౌన్ డిసెంబర్ 08 (నినాదం):** జగిత్యాల లో పవన్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని కి చెందిన 11 మంది జె కె ఏ షోటోఖాన్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి 4 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 4 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు ఇన్స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జె. కె. ఏ షోటో ఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యకుడు నూకల బాణయ్య , పీడీ కొమురోజు శ్రీనివాస్, కరాటే మాస్టర్స్ బొద్దేళ్ల ఇంద్రాణి, పొట్ల శ్రవణ్ కుమార్, దేవాన్ష్ అభినందిచారు.

# నిజాయతిగా సేవ చేసేవారికే పట్టం కట్టాలి

**జాతీయ మానవహక్కుల కమిటీ నేతల పిలుపు**





**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్8 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సేవాగుణం గల నిజాయతి పరులనే ప్రజలు ఎన్నుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎజ్జ రాజయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 11,14,17 తేదీలలో జరగబోయే పంచాయతి ఎన్నికల్లో మద్యం,మాంసం,డబ్బులు ఆశజూపి, మాట వినని ఓటర్లను బెదిరింపులకు గురిచేసే వారికి తగిన గుణపాటం చెప్పాలని కోరారు.గ్రామ అభివృద్దే లక్ష్యంగా ఆలోచన విధానం గలవారికి ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలని సూచించారు.ఎన్నికల విధానాన్ని నాశనం చేసిన రాజకీయ పార్టీల ధిమ్మతిరిగే ఫలితాలను ఇచ్చేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సేవాతత్పరత గల వారికి ఎన్హెచ్ఆర్సీ అండగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో అధికార ప్రతినిధి అడప బాపురెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇంజం సాంబశివరావు,జిల్లా సలహాదారు రాజేషం,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీదేవి,రామగుండం పట్టణ అధ్యక్షులు నూనేటి రామక్రిష్ణ, జూలపల్లి మండల అధ్యహ్నులు చిలుక రాజేషం,జిల్లా ఉపాధ్యక్షులు గొడిశేల నంబయ్య,సోషల్ మీడియా ఇంచార్జి అరుకాల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి 15 ఏళ్ల తర్వాత రేషన్ కార్డు

**ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ రాజ్ సహకారం**



**గోదావరిఖని, డిసెంబర్8 (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 41వ డివిజన్ జవహర్ నగర్‌కు చెందిన సంధు పట్ల మల్లమ్మ (80)కు 15 సంవత్సరాల తర్వాత కొత్త తెల్ల రేషన్ కార్డు జారీ అయ్యింది. గతంలో ఏవో కారణాలతో ఆమె కార్డు రద్దైపోవడంతో ఆరోగ్యశ్రీ, పెన్షన్ వంటి పథకాల ప్రయోజనాలు దక్కక ఇబ్బందులు పడ్డట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న బస్తీ పెద్దలు లింగం, సంపత్, విజయ్ వివరాలు వెంటనే ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌కు తెలియజేయగా, అర్హత ఉన్న వృద్ధురాలకు తక్షణమే రేషన్ కార్డు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ రాజ్, బస్తీ పెద్దలు సంబంధిత అధికారులను సంప్రదించి రేషన్ కార్డు పొందేలా చర్యలు చేపట్టారు.కొత్త రేషన్ కార్డు అందిన అనంతరం మల్లమ్మను రేషన్ షాపుకు తీసుకెళ్లి ఉచిత సన్న బియ్యం అందజేశారు. ఇకపై మల్లమ్మకు ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని కుటుంబ సభ్యులకు ఉదయ్ రాజ్ తెలియజేశారు.

# 25 లక్షలు నిధులతో ఏరియా ఆసుపత్రిలో బట్టలు యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి,(భైసా)డిసెంబర్ 8.(నినాదం):** ఏరియా ఆసుపత్రి లో 25 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన బట్టలు ఉతికే యంత్రాన్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏరియా ఆసుపత్రి ని మరింత ఆధునికరించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. భైంసా లో ప్రసూతి ఆసుపత్రి ని ఏర్పాటు చేస్తామని, ఆసుపత్రి ఏర్పాటు కు ఐదు ఎకరాల స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు.కార్యక్రమం లో డి సి హెచ్ ఓ సురేష్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్, వైద్యులు అనిల్, విజయానంద్, ఆస్పత్రి సిబ్బంది, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా.. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు

**శాస్త్ర చికిత్సలు చేసిన డాక్టర్లను అభినందించిన సూపర్డెంట్**





**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 08 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వా శ్రీ రాంపూర్ మండలం కు చెందిన వ,28 సం,రాలు యువతి శనివారం సాయంత్రం తీవ్రమైన కడుపు నొప్పి, రక్తస్రావంతో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.రెండు రోజుల చికిత్స తర్వాత సోమవారం స్కానింగ్ చేసిన వైద్య బృందం అండాశయం మెలకు పడిందని గుర్తించారు.వెంటనే ఆ యువతికి శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడారని వైద్యులు తెలిపారు.ఈ శస్త్ర చికిత్స చేసిన డా.స్రవంతిని,డా,భవాని లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా,కె. శ్రీధర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి శస్త్ర చికిత్సలయిన పెద్ద పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తు న్నామని, ప్రజలందరూ ప్రభుత్వ ఈ సేవలను వినియోగించుకో వాలని జిల్లా ఆసు పత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో

# స్టేజ్ 2 ఆర్.ఓ.ల పాత్ర కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 ఆర్. ఓ. ల పాత్ర కీలకమైనదని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి లతో కలిసి మొదటి, రెండవ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిర్వహణలో భాగంగా స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. జిల్లాలో 3 విడతలుగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీలలో ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎన్నికల సామాగ్రి, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి మొదటిగా వార్డు సభ్యుల స్థానాలకు, అనంతరం సర్పంచ్ స్థానానికి ఓట్ల లెక్కింపు చేపట్టి, ఉప సర్పంచ్ ను ఎన్నుకోవాలన్నారు. ఎన్నికలలో ఉపయోగించే సామాగ్రి కవర్లు, పోలింగ్ కేంద్రాలలో కుర్చీలు, టేబుళ్లు, వెలుతురు సక్రమంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కౌంటింగ్ ముందు పి ఓ డైరీ, బ్యాలెట్ పేపర్, అకౌంట్ పేపర్ సీల్, అకౌంట్ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్లను పరిశీలించారని, ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ చేపట్టాలని, జోనల్ అధికారులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రంలో శాంతిభద్రతలపై పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు ఉషన్న, ఆసిఫ్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు

# సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నలగొండ ప్రతినిధి డిసెంబర్ 8 (నినాదం) :**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలనీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని ,పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతుల్లో ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ ,స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గ దర్శకాలు ఇవ్వాలన్నారు. రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు .పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని,ప్రవేశ,, నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాలు ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు. అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ వసతులు ,వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జడ్పీ సీఈఓ శ్రీనివసరావు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటయ్య, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, శాలిగౌరారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తదితరులు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 8 (నినాదం):**





గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించే అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. ఆన్లైన్ మాధ్యమం ద్వారా సమావేశంలో పాల్గొన్న తహసిల్దారులు, ఎంపీడీవోలకు మరొకసారి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది, సామాగ్రి తరలింపునకు సరిపడినన్ని వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్ పదవికి ఫుల్ డిమాండ్

**పాలేరు డిసెంబర్ 08 (నినాదం)**

పంచాయతీ ఎన్నికల్లో అనేక చోట్ల,సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది. రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల, వార్డు మెంబర్గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని ఆశావహులు ప్రయత్నిస్తున్నారు. పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్కు కూడా 'జాయింట్ చెక్ పవర్' ఉండటమే దీనికి ప్రధాన కారణం. మేజర్ పంచాయతీల్లో ఈ పదవి కోసం రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు. వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి భారీగా నగదు ఇంటింటికి టీ టిఫిన్లు మధ్యాహ్నం అరకిలో చికెన్ రాత్రికి మద్యం పంపిణీ చేస్తున్నారు కొందరు అభ్యర్థులు తమను గెలిపిస్తే గ్రామంలో గంధాలయము ప్లే గ్రౌండ్ లో వాకింగ్ టాక్ వినాయక దుర్గామాత విగ్రహాలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని ప్రతి మండపానికి పదివేలు ఇస్తామని హామీలు గుప్పిస్తున్నారు.

# మల్లికార్జున స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

**మహాదేవపూర్ డిసెంబర్ 8 (నినాదం):**



మల్లికార్జున స్వామి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల శ్రీనుబాబు స్వామి వారిని కోరుకున్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూరు లో జరిగిన మల్లికార్జున స్వామి బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్, పోలు మొండయ్య, బుర్రి శివరాజ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అఖండ-2 వాయిదాతో పలు చిత్రాలకు లైన్ క్లియర్



NINADAM CINEMA

ప్రతివారం కూడా థియేటర్తో పాటు ఓటీటీ లోను ప్రేక్షకులకి మంచి వినోదం దొరుకుతుంది. అయితే డిసెంబర్ 5న అఖండ 2 విడుదల కావల్సి ఉండగా, ఆ చిత్రం అనివార్యకారణాల వలన ఆగిపోయింది. దీంతో చిన్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సందడి చేసేందుకు సిద్ధమయ్యాయి. వాటిలో కార్తీ నటించి అన్నగారు వస్తారు డిసెంబర్ 12న రిలీజ్కి సిద్ధమైంది. ఇందులో కార్తీ పోలీస్ ఆఫీసర్గా కనిపించి సందడి చేయనున్నాడు. ఇక నందు హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం సైక్ సిద్దార్థ. వరుణ్ రెడ్డి తెరకెక్కించిన ఈ చిత్రాన్ని కూడా డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. సుమ తనయుడు రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా రూపొందిన మోగ్లీ 2025 చిత్రం కూడా డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. ఘంటసాల గురించి ఈ తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో సిహెచ్ రామారావు ఘంటసాల అనే చిత్రాన్ని కృష్ణ చైతన్య ప్రధాన పాత్రలో రూపిందించారు. ఈ మూవీని డిసెంబర్ 12నే విడుదల చేస్తున్నారు. ఈషా అనే థ్రిల్లర్ చిత్రం, మిస్ టీరియస్ అనే సస్పెన్స్ థ్రిల్లర్, నా తెలుగోడు అనే చిత్రం, ఇట్స్ ఓకే గురు అనే మూవీస్ కూడా డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈవారం ఓటీటీలో పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్లు రిలీజ్ కు రెడీగా ఉన్నాయి.







# 20 నిముషాల పాటు వెంకీ సందడి

**దర్శకుడు అనిల్ రావిపూడి**



టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్లైన్తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తుండగా.. వెంకటేష్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్టైనింగ్గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు.

యువ కథానాయిక కృతి శెట్టి ఇటీవల ఒక ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెన్నులో వణుకు పుట్టించే అనుభవాన్ని పంచుకున్నారు. సినిమా షూటింగ్కు ఒక్క రోజు ముందు హోటల్ రూమ్లో తనకూ, తన అమ్మకూ ఆత్మలాంటి ఆకారం కనిపించిందని పేర్కొన్నారు. ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. 'ఉప్పెన' చిత్రంతో ఒక్కసారిగా స్టార్డమ్ అందుకున్న కృతి శెట్టి, తరువాత వరుస సినిమాల్లో నటించినప్పటికీ పెద్ద విజయాలు అందుకోలేకపోయింది. దీంతో తమిళం, మలయాళం రంగాల్లో అవకాశాలపై దృష్టి పెట్టిన ఆమె ప్రస్తుతం కార్తీ హీరోగా నటించిన వా వాతియర్ (తెలుగులో 'అన్నగారు వస్తారు') మూవీ ప్రమోషన్స్లో బిజీగా ఉంది. ఈ క్రమంలో కృతి మాట్లాడుతూ.. అన్నగారు వస్తారు షూటింగ్కు ఒక రోజు ముందు నేను, మా అమ్మ

## "నా రూమ్లో ఆత్మ కనిపించింది"

హోటల్లో ఉండగా ఆత్మ లాంటి ఆకారం కనిపించిందని చెప్పింది. వెంటనే లైట్ ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో ఆ ఆకారం మాయమైందని చెప్పింది. తుళు సంస్కృతికి చెందినవారమైన తమ ఇంట్లో పూర్వీకులను దైవంలా పూజించే సంప్రదాయం ఉందని, ఇలాంటి అతీత శక్తులపై విశ్వాసం ఎప్పటినుంచో ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనతో తన విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు. 'అన్నగారు వస్తారు' సినిమాలో కృతిశెట్టి పాత్ర ఆత్మలతో మాట్లాడే పాత్రగా ఉండటం వల్ల ఆమె ఈ అనుభవాన్ని ప్రమోషన్ కోసమే చెప్పిందా? లేక నిజంగానే ఆత్మను చూసిందా? అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచి మరో పాట

టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డిరపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్డేట్ అందించారు. రవితేజ, డిరపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డిరపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787